RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :75 || హైదరాబాద్ || శనివారం, ఏప్రిల్ 13, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



## అంబేద్కర్ మళ్లీ వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరు

- ప్రధాని నరేంద్ర మోదీ
- బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తోందన్న ప్రధాని
- కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలుస్తోందని విమర్శ
- కాంగ్రెస్ ఎవరి సూచనల మేరకు పని చేస్తుందో చెప్పాలని నిలదీత

# తప్పు చేస్తే చర్యలు తప్పవు



- ధాన్యం కొనుగోళ్లపై సీఎం కీలక ఆదేశాలు..
- ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి
- సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి
- రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలి
- వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలి
- కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలి
- రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

హైదరాబాద్

రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ల

# తెలంగాణ పోలీసుల నయా ప్లాన్.. వాట్సాప్‌తో..

- సరిహద్దులపై నిఘాకు.. అంతర్రాష్ట్ర పోలీస్ వాట్సాప్ గ్రూప్!
- ఎన్నికల నేపథ్యంలో సమాచార మార్పిడి
- తెలంగాణలో 145 కంపెనీల కేంద్ర బలగాలతో బందోబస్తు
- నోటిఫికేషన్‌కు ముందే పట్టుబడుతున్న నోట్ల కట్టలు
- సోషల్ మీడియా పోస్టింగ్స్‌పై ప్రత్యేక నిఘా
- తమిళనాడు ఎన్నికలకు తెలంగాణ బలగాలు




హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోకి డబ్బు, మద్యం అక్రమ రవాణా కట్టడికి తెలంగాణ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సరిహద్దు జిల్లాల కమిషనర్లు, ఎస్పీలు.. పొరుగు రాష్ట్రాల సరిహద్దు జిల్లా పోలీసు అధికారులు, కేంద్ర బలగాల అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. నిరంతరం, సత్వర సమాచార మార్పిడికోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేశారు. పోలీసులతోపాటు రెవెన్యూ, ఇతర విభాగాల అధికారులను ఆ గ్రూపులో చేర్చారు. కాగా.. తెలంగాణలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల బందోబస్తుకు 145 కంపెనీల కేంద్ర బలగాలు రంగంలోకి దిగుతున్నాయి. ఇప్పటికే 60 కంపెనీల కేంద్ర బలగాలు రాష్ట్ర వ్యాప్తంగా బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నాయి. దశల వారీగా మిగతా బలగాలు బందోబస్తు విధుల్లోకి వచ్చి, చేరనున్నాయి. ఎన్నికల నాటికి కేంద్ర బలగాలతోపాటు సరిహద్దు రాష్ట్రాల .



# సై అంటే సై!

- సిక్సర్ అంటున్న కాంగ్రెస్.. రామరాజ్యమంటున్న బీజేపీ
- కరువు అస్త్రంతో గులాబీ
- డజన్‌కు పైగా సీట్లను కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ అటు బీజేపీ పార్టీలు
- ఓటర్లలో సగం జనాభా ఉన్న మహిళా ఓటర్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్
- కాంగ్రెస్ వల్ల కరువు వచ్చిందని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్

హైదరాబాద్

వచ్చే నెలలో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు ఒక్కో పార్టీ ఒక్కో ప్రచార అస్త్రాన్ని ఎంచుకుంటుంది.ఎవరి అస్త్రాలతో వారు సరికొత్త వ్యూహాలను రచిస్తూ ముందుకు వెళుతున్నారు.ఇందిరమ్మ రాజ్యం,రామరాజ్యం వంటి నినాదాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారుతున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 17 స్థానాలు ఉండగా.....ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ డజన్ కు పైగా సీట్లను కైవసం చేసుకుంటామని బలంగా చెబుతూంటే....ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన గులాబీ పార్టీ మాత్రం గతంలో ఇచ్చిన " సారు.....కారు...పదహారు " వంటి నినాదాలను ఈసారి పక్కన పెట్టిందనే చెప్పాలి. రాష్ట్రంలోని ప్రధాన పార్టీల ఎజెండాలను

# కవిత సీబీఐ కస్టడీకి కోర్టు అనుమతి

- కవిత విచారణకు సహకరించడం లేదు: సీబీఐ
- లిక్కర్ కేసులో కవిత వాస్తవాలు దాచారు. స్పెషల్ జడ్జి ముందు కవితని ప్రవేశపెట్టిన సీబీఐ
- అయిదు రోజుల కస్టడీ కోరిన సీబీఐ
- మూడు రోజుల కస్టడీకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి
- కవిత రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

న్యూఢిల్లీ

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ కస్టడీకి ఇవ్వడానికి కోర్టు అనుమతించింది. మూడు రోజుల కస్టడీకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. దీంతో కవితను సీబీఐ హెడ్ క్వాటర్స్‌కు తరలించనున్నారు. ఈ నెల 15 వరకు ఆమెను దర్యాప్తు సంస్థ? విచారించనుంది. మరోవైపు కవితకు రౌస్ అవెన్యూ కోర్టులో చుక్కెదురైంది. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌తోపాటు, అరెస్ట్ సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కోర్టు తోసిపుచ్చింది. కాగా సీబీఐ అరెస్టును వ్యతిరేకిస్తూ కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తనను కస్టడీకి ఇవ్వొద్దని, ఇప్పటికే సిబిఐ తనను ప్రశ్నించిందని, అడిగిన ప్రశ్నలనే మళ్లీ మళ్లీ సీబీఐ అడుగుతోందని కవిత తెలిపారు. సీబీఐది వృథా ప్రయాస అని, చెప్పడానికి ఏమీ లేదని, సీబీఐ తప్పుడు మార్గంలో వెళ్తోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు తీహార్ జైలు నుంచి రౌస్ ఎవెన్యూ స్పెషల్ కోర్టుకు కవిత చేరుకున్నారు. జడ్జి ముందు కవితను సీబీఐ ప్రవేశపెట్టింది. ఐదు రోజుల కస్టడీ సీబీఐ కోరింది. కవితను విచారించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని కోర్టుకు సీబీఐ తెలిపింది. కవిత సీబీఐ కస్టడీపై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు



## పశ్చిమ బెంగాల్‌లో శాంతి నెలకొంటే బీజేపీ సహించదు

- బెంగాల్ టెర్రరిస్టులకు అడ్డాగా మారిందన్న బీజేపీ.. ఘాటుగా స్పందించిన దీదీ
- 'బీజేపీకి ఒక ప్రొపగాండా స్పెషలిస్ట్ ఉన్నాడు
- బెంగళూరులో రామేశ్వరం కేఫ్ పేలుడు జరిగింది
- ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, బిహార్ సురక్షిత రాష్ట్రాల అని బీజేపీ

# తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్‌పై ప్రజలకు కోపం వచ్చింది..
- అలా చేశారంటే మాత్రం ఇక అంతే..
- "మనం పదేళ్లు పాలించినం...
- వాళ్ళు వచ్చి నాలుగు నెలలు కాలేదు.. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది"
- వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారు
- ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు
- కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుంది



సిద్దిపేట

తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సిద్దిపేట పట్టణ కార్యకర్తల సమావేశంలో హరీష్ పాల్గొని ప్రసంగించారు. "మనం పదేళ్లు పాలించినం... వాళ్ళు వచ్చి నాలుగు నెలలు కాలేదు.. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది" అని అన్నారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి కొడంగల్‌కు రేవంత్ రెడ్డి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారని.. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదని.. పని లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు కాంగ్రెస్ మీద కోపం వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందన్నారు.

# సంపాదకీయం

## అవగాహనే ఆటిజానికి అసలు చికిత్స

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఒ) నివేదిక ప్రకారం, ఆటిజంతో బాధపడుతున్న కొందరు వ్యక్తులు సమాజంలో సాధారణంగా పని చేయవచ్చు. మరికొందరు తీవ్రమైన ఇబ్బందులను కలిగి ఉంటారు, అలాంటి వారికి ఎల్లప్పుడూ సహాయం అవసరం. ఎఎస్‌డి అనేది అభివృద్ధి క్రమరాహిత్యం, ఇది సామాజికంగా కమ్యూనికేట్ చేయడానికి, ప్రవర్తించే వ్యక్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దీని మూలం సాధారణంగా జన్యుపరమైనది అయినప్పటికీ, ఎఎస్‌డికి ఎటువంటి చికిత్స లేదు. అయినప్పటికీ, ముఖ్యమైన జీవనశైలిలో మార్పులు అమలు చేయడం ద్వారా పిల్లల్లో ఈ సమస్య మరింత పెరగకుండా చర్యలు తీసుకోవచ్చు.కొందరు పిల్లలు చురుకుగా వ్యవహరించకుండా.. ఎవరితోనూ కలవకుండా.. ఒంటరిగా ఉండడానికి ఇష్టపడడం, సరిగా మాట్లాడలేకపోతుండడం వంటి లక్షణాలు కలిగి ఉండడాన్ని మందబుద్ధి.. ఆటిజం అని పిలుస్తారు. తల్లి దగ్గరకు తీసుకుంటున్నప్పటికీ.. చిన్నారి సరిగా స్పందించకపోవడం ఆటిజం మరో లక్షణం. శిశువుకు 3 నెలలు వచ్చినప్పటినుంచే తల్లిని గుర్తుపడతారు. చూపుతో చూపు కలుపుతారు. కళ్లలో కళ్లుపెట్టి నవ్వితే నవ్వుతారు.అయితే 'ఆటిజం' పిల్లల్లో చూపు మామూలుగానే ఉంటుంది. కానీ తల్లిదండ్రులను గుర్తుపట్టలేరు. వినికిడి సాధారణంగానే ఉంటుంది. కానీ పేరు పెట్టి పిలిస్తే మన వైపు చూడరు. 'ఆటిజం'లో ఇదొక ప్రధాన లక్షణం. మన దేశంలో దాదాపు 2 శాతం పిల్లలు ఈ రకమైన జబ్బుతో బాధపడుతున్నారు. చిన్నారుల్లో మానసిక ఎదుగుదల లోపం తల్లిదండ్రులకు శాపంగా మారుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ఆటిజం అనేది మెదడు అభివృద్ధిని ప్రభావితం చేసే రుగ్మతల్లో ఒకటి.ఇది అనేక రకాల లక్షణాల ద్వారా బయటపడుతుంది. నిద్రలేమి, స్వీయ-గాయాల వంటి సమస్యాత్మక ప్రవర్తనలతో పాటు, ఆటిజంతో బాధపడుతున్న వ్యక్తులు తరచుగా మూర్ఛ, నిరాశ, ఆందోళన, హైపర్యాక్టివిటీ డిజార్డర్ వంటి రుగ్మతలను కలిగి ఉంటారు. పిల్లల్లో మంద బుద్ధి నివారణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రపంచ ఆటిజం అవగాహనా దినం నిర్వహిస్తున్నారు. ఆటిజం అనేది బాల్యంలోనే ప్రారంభమయ్యే జీవితకాల నాడీ సంబంధిత రుగ్మత, ఇది జాతి, సామాజిక ఆర్థిక లేదా లింగ భేదాలు లేని రుగ్మత. 'ఆటిజం స్పెక్ట్రమ్' (ఎఎస్‌డి) అనే పదం విస్తృతమైన లక్షణాలను వివరించడానికి ఉపయోగిస్తారు. ఆటిజంతో బాధపడుతున్నవారు సమానమైన చికిత్స పొందేందుకు, ఒకే రకమైన సహాయం పొందేందుకు హక్కును కలిగి ఉంటారు. ఆటిజంపై అవగాహనతో వారికి సమాజం పూర్తిగా సహకరించవచ్చు. ఆటిజంతో బాధపడుతున్న వ్యక్తుల నైపుణ్యాలు, అవసరాలు కాలక్రమేణా మారవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఒ) నివేదిక ప్రకారం, ఆటిజంతో బాధపడుతున్న కొందరు వ్యక్తులు సమాజంలో సాధారణంగా పని చేయవచ్చు.మరికొందరు తీవ్రమైన ఇబ్బందులను కలిగి ఉంటారు, అలాంటి వారికి ఎల్లప్పుడూ సహాయం అవసరం. ఎఎస్‌డి అనేది అభివృద్ధి క్రమరాహిత్యం, ఇది సామాజికంగా కమ్యూనికేట్ చేయడానికి, ప్రవర్తించే వ్యక్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దీని మూలం సాధారణంగా జన్యుపరమైనది అయినప్పటికీ, ఎఎస్‌డికి ఎటువంటి చికిత్స లేదు. అయినప్పటికీ, ముఖ్యమైన జీవనశైలిలో మార్పులు అమలు చేయడం ద్వారా పిల్లల్లో ఈ సమస్య మరింత పెరగకుండా చర్యలు తీసుకోవచ్చు. తల్లులు నిర్దిష్ట పోషకాలు, సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల వారి పిల్లలలో ఆటిజం ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మరోవైపు గర్భధారణ సమయంలో వాయు కాలుష్యం, ముఖ్యంగా భారీ లోహాలు, పర్టిక్యులేట్ పదార్థాల ప్రభావానికి గురికావడం ఎఎస్‌డి ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుందని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయి. కాబోయే తల్లులు వారి ప్రినేటల్ అపాయింట్మెంట్లకు క్రమం తప్పకుండా హాజరు కావడం, కడుపులోని బిడ్డ ఎదుగుదల క్రమాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యం. పిల్లలకి ఎఎస్‌డి ఉన్నట్లు నిర్ధారణ అయితే, ముందస్తు చర్యల ద్వారా వారి కమ్యూనికేషన్, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు అవకాశముంది.తల్లులు తమ శిశువులలో ఆటిజాన్ని నివారించడానికి అనేక చర్యలు తీసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. సమస్యలను ముందుగానే గుర్తించడానికి సాధారణ ప్రినేటల్ చెక్- అప్లకు హాజరుకావడం తప్పనిసరి అని స్పష్టం చేస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు, ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామాలు చేయడం, హానికరమైన ప్రభావాలను నివారించడం. ధూమపానం, ఆల్కహాల్, డ్రగ్స్ వంటి పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. కొన్ని రకాల అనారోగ్యాలను నియంత్రించే టీకాలు తీసుకోవాలని, కడుపులో శిశువు కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ముందస్తు చర్యల్లో భాగమని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. శిశువు కదలికలకు సంబంధించి ఏవైనా అనుమానిత లక్షణాలు గుర్తిస్తే, తదుపరి పరీక్షల కోసం వాటిని ఆరోగ్య సంరక్షణ ప్రదాతకి నివేదించడం చాలా అవసరం. ఈ చర్యల ద్వారా, తల్లులు తమ బిడ్డకు ఆటిజం వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

# జలియన్ వాలా బాగ్ సంస్మరణ దినం

1919, ఏప్రిల్ 13... భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమన కాండకు పరాకాష్టగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల కిరారక్ చర్యలు వంద లాది మంది అమాయకులు ప్రాణా లు కోల్పోయిన నేపధ్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం.



పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు.

రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుస రించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశ మైన అధికారాలు ఇందులో ఉ న్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశమైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూ లను అక్రమంగా నిర్బంధించ డాన్ని, వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సార్వజనీన సమావేశం.వివిధ విభాగాలకు చెందిన 90 మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ), వారితో బాటు రెండు ఆయుధా లతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశ మైన నిరాయుధులైన స్త్రీ, పురుష లు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహ నాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసిఉన్నాయి.కాల్పుల కారణంగా వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణిం చారు. 2000 మందికి పైగా గాయ పడ్డారు. అక్కడ స్మారక చిహ్నం పైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలా భాగ్ లో శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడినవారని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు.తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరుపవలసి వచ్చింది. డయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రాములో "నీ చర్య సరైనదే. దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్థిస్తున్నాడు" అని వ్రాసి ఉంది.ఈ ఉదంతంపై విచారణ జరప డానికి 1919లో "హంటర్ కమిషన్" ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ - తనకు ఆ మీటింగ్ గురించి 12:40కి తెలిసిందనీ, దానిని నిలవడానికి తానేవిధమైన ప్రయత్నమూ చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు గనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్ళాననీ - చెప్పాడు. ''బహుశా కాల్పులు జరుపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కాని వాళ్ళంతా మళ్ళీ తిరిగివచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడిన య్యుండేవాడిని."

ుహంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు.అంతే గాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్ళగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్ళడం కుదరలేదని చెప్పాడు. జనం చెల్లా చెదురైనా గాని కాల్పులు ఆపలేదని, కొద్దిపాటి కాల్పులవల్ల ప్రయోజనం లేదని, జనం అంతా వెళ్ళిపోయేదాకా కాల్పులు జరపడం తన బాధ్యత అని చెప్పాడు. గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించడం తన బాధ్యత కాదు గనుక అలాంటి ప్రయత్నమేమీ చేయలేదని, ఆసుపత్రులు తెరచి ఉ న్నందున వారే వెళ్ళవచ్చునని కూడా అన్నాడు.భారతదేశంలో దీనికి ప్రతిగా తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమ య్యాయి. పంజాబ్ లో జరుగు తున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యం పోసింది. 1920 లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణో ద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవ కారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటీష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తమ్మీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాల పునాదుల మీద స్వర్ణభారతిని నిర్మించుకుందాం..!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మొదటి ప్రపంచ యుద్ధం (1914-18) ముగిసిన వేళలవి. యుద్ధం మిగిల్చిన క్షతగాత్రులు, అధిక ద్రవ్యోల్బణ దుస్థితి అనుభవంలోకి వచ్చిన రోజులవి. అధిక పన్నులు, అంటువ్యాధులతో సామాన్య ప్రజాజీవనం తల్లడిల్లిన సమయమది. ఐక్యకూటమిగా జాతీయోద్యమం తిరిగి పుంజుకున్న సందర్భమది. దాదాపు 13 లక్షల భారతీయ జవాన్లు విదేశాల్లో సేవలందించిన ఘడియలవి. దాదాపు 43,000 మంది భారతీయ సైనికులు అమరత్వం పొందిన కష్టకాలమది. భారతీయ జవాన్లలో బ్రిటీష్ వలసపాలన వ్యతిరేకంగా తిరుగుబాటు భావనలు రగులుతున్న సంధి కాలమది. భారత్‌లో స్వాతంత్ర్య పోరాట జ్వాలలు ఎగిసిన రోజులవి. రౌలట్ చట్టంతో తిరుగుబాట్లను అణచివేయడానికి, నిర్బంధించడానికి, అనుమానితుల్ని అరెస్టు చేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలు కట్టబెట్టిన దుర్మార్గపు పాలన చూసిన వేళలవి.

చరిత్రలో నిలిచిన నరమేధ ఉదంతం:

13 ఏప్రిల్ 1919 ఆదివారం రోజు భారత స్వాతంత్ర్య పోరాటంలోనే బ్రిటీష్ అధికారుల అమానవీయ, రాక్షస దుర్ఘటనగా జలియన్‌వాలా భాఘ్ నరమేధ ఉదంతం చరిత్రలో నిలిచి పోయింది. అమృత్‌సర్ స్వర్ణదేవాలయ సమీపాన ఉన్న జలియన్‌వాలా భాఘ్ పార్కులో జరిగిన సాయంకాల అహింసాయుత సమావేశంలో పాల్గొన్న దేశ పౌరులు, వైశాఖీ వేడుకల్లో నిరాయుధులైన ప్రజలు సంతోష సాగరంలో మునిగి ఉ న్నారు. రౌలట్ చట్టానికి విరుద్ధంగా సమావేశం ఏర్పాటు చేశారనే ఆవేశంతో బ్రిగేడియర్-జనరల్ రెగినాల్డ్ డైయ్యర్ అనాలోచిత, అహంకారపూరిత ఆదేశంతో దాదాపు 50 మంది సాయుధ బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ జవాన్లు ముందస్తు హెచ్చరికలు లేకుండా ఘోరమైన ఫైరింగ్ ప్రారంభించారు. ఈ విచక్షణారహిత, భయంకర 10 నిమిషాల కాల్పుల్లో పిల్లలు, స్త్రీలు, పురుషులు 379 మంది అమాయక పౌరులు, దేశభక్తులు ప్రాణాలు కోల్పోగా, 1,200లకు పైగా అమాయక ప్రజలు గాయపడటం జరిగింది. అమృత్‌సర్‌లో సమావేశాలను రద్దు చేశారనే జనరల్ డైయర్ ప్రకటన తెలియని అమాయకులు తమ సన్నిహితులైన దేశభక్తులు సత్యపాల్, సైఫుద్దీన్‌ల అరెస్టులను వ్యతిరేకిస్తూ జరుపతలపెట్టిన శాంతియుత సమావేశంతో పాటు పౌరులు వైశాఖీ పండుగను కూడా నిర్వహించదలిచారు. అకస్మాత్తుగా, దుర్మార్గంగా జరిగిన 1,650 రౌండ్ల ఆర్మీ ఫైరింగ్ నరమేధంలో వందలాది ప్రాణాలు గాల్లో కలవడం దేశవాసుల్లో ఆవేశాగ్నిని రగిల్చింది. భారత జాతీయ కాంగ్రెస్ వివరాల ప్రకారం ఈ నరమేధంలో 1,000కి పైగా అమరులుకాగా, 1,500 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు.

ఆవేశాన్ని రగిల్చిన దుర్ఘటన:

భారతీయ దేశభక్తులు ఈ దురంతానికి వ్యతిరేకంగా బ్రిటీష్ వలసపాలన అంతానికి సహాయ నిరాకరణోద్యమానికి నాంది పలికారు. షహీద్? భగత్ సింగ్‌లో విప్లవాగ్ని రగిల్చిన సంఘటనగా జలియన్‌వాలా భాఘ్ నిలిచింది. 1920లో జరిగిన ఈ దుర్ఘటన స్థలంలో స్మారక స్థూపాన్ని నిర్మించాలని భారత జాతీయ కాంగ్రెస్ తీర్మానించింది. 1961 ఏప్రిల్ 13న ఈ స్మారక స్థూపం అప్పటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్? చేతుల మీదుగా ప్రారంభించబడింది. జనియన్‌వాలా భాఘ్‌లో నిరంతరాయంగా మండే అఖంఢ జ్వాలలు, భవన గోడలపై బులెట్ తగిలిన గుర్తులు, తోటలోని బావిలో దూకి మరణించిన జ్ఞాపకాలు నేడు చూపరులలో దేశభక్తిని, కర్తవ్యాన్ని జాగృతం చేస్తున్నాయనటంలో అతిశయోక్తి లేదు.

జలియన్‌వాలా భాఘ్ మారణకాండకు వందేళ్లు దాటింది. అయినా దేశభక్తి కలిగిన భారతీయులు ఈ దుర్ఘటనను ఇంకా మరిచి పోలేదు. బ్రిటీష్ పాలకుల దుశ్చర్యలో ప్రాణాలర్పించిన అమాయక ప్రజల త్యాగాల పునాదుల మీద స్వర్ణ భారతాన్ని నిర్మించడానికి అందరం కంకన బద్దులమవుదాం, అఖండ భారతదేశాన్ని అగ్రరాజ్యంగా రూపొందించుకుందాం.

# విలువలకు పాటు పడిన ధీరుడు

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి, తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలో నూ ప్రదర్శింపక భారత దేశ చరిత్ర లో ప్రత్యేక స్థానాన్ని పొందిన మాన వతా వాది బి.పి.మండల్ గా ప్రసిద్ధులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా , బీహార్ ముఖ్య మంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్ గా, పదవి లేవైనా , లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినా రాయన. ధనిక జమీందారీ కుటుం బంలో జన్మించినా, వెనక బడిన వర్గా ల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పర పోరాటాలు చేసి, బీ సీ ల బాంధవునిగా చిర స్థాయిగా నిలిచి పోయారు మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లోని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుం బంలో జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను, దర్భాంగాలో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలి పెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్ కు , 1945 - 51 మధ్య మాధేపురాలో జీతం లేకుండా స్వచ్ఛందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు.

జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు . బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్ లోని కుర్మీలనే బీసీలపై రాజపు త్రుల దాడిని నిరసించి, తమ నియోజక వర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనా రిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి మాటాడాలని మండల్ భా వించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని సిఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా , జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించ డానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకే పరిమితంగా ఉన్న పార్టీకి 1967 లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరిం చారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపిం చడంలో వెనకాడలేదు. కమిషన్ నివేదికను బయట పెట్ట రాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడితో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వా సం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు.

"ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని" స్పష్టం చేసిన ధీశాలి, నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణ గారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది స్థాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, జయ ప్రకాశ్ నారాయణ్ నేతృ త్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారు. 1977లో జనతా పార్టీ పక్షాన లోకసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు. ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు. ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా, సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వర్గాల సమానత్వాన్ని ఆయన స్వప్న సాకారానికి అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం.

సామాజిక, ఆర్థిక, విద్యా మూలాలను కనుగొని, బీసీ కులాల వారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పిం చాలని కృషి చేశారు. 1979 జనవరి 1 న నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌర హక్కుల కమిషన్ నియమించగా, మండల్ చైర్మన్ గా, 1980 డిసెం బర్ 31న నివేదిక అందజేశారు. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరాదనే సుప్రీం కారు ఆదేశాలను అనుసరించి, ఎస్సీ ఎస్టీ లతో కలిపి 49 శాతం ఉండేలా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక పో గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది. 1982 ఏప్రిల్ 13న మండల్ మరణించారు. భారత ప్రభుత్వం ఆయన గౌరవం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. భారతీయ రాజకీయ, సామాజిక, చారిత్రిక నిర్మాణాలలో మండల్ కమిషన్ నివేదిక పాత్ర మరపు రానిది, చారిత్రక మైనది. మండల్ వర్ధంతి సందర్భంగా వెనక బడిన వర్గాల మార్గ దర్శకులైన మండల్ కు ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉంది.

# ప్రైవేట్ వ్యక్తుల ఫైనాన్స్ జోరు.. లోన్ యాప్ రుణ వేధింపుల హెూరు..?

■పట్టించుకునేవారేవరు..?
■అధిక వడ్డీతో చిరువ్యాపారులను నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ వ్యక్తులు
■అన్ని అనుమతులు కొందరుకుంటే.. అనుమతులు లేని వారెందరూ..?
■రూ. 3 నుంచి రూ.10 వడ్డీ వసూలు చోద్యం చూస్తున్న అధికారులు
■ పేద కూలీలు, చిన్నాచితక వ్యాపారులకు గాలం..










అందోల్ ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): పేద కూలీలు పనులు లేక చేసిన అప్పులు తీర్చడానికి, కుటుంబ పోషణకు, వ్యాపార నిర్వహణకు సకాలంలో అప్పులు దొరకక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వాళ్లు అమాయకుల అవసరాలను ఆసరాగా చేసుకొని అధిక వడ్డీలో నడ్డి విరుస్తున్నారు.ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అమాయక ప్రజలు వడ్డీ వ్యాపారుల చేతుల్లో నలిగిపోతున్నారు.

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ కేంద్రం మైనా జోగిపేట తో పాటు అన్ని మండల కేంద్రాలలో కేంద్రాలలో, ఏ పల్లెలో చూసిన ఫైనాన్స్ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ ఫైనాన్స్లను ఏర్పాటు చేసి, అధిక వడ్డీతో కోట్ల రూపాయల వ్యాపారాన్ని కొనసాగిస్తూ అటు ప్రభుత్వానికి గండి పెడుతూ,వ్యాపారులను నిలువుదోపిడి చేస్తున్నా వారి దంధాన్ని మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగించుకుంటున్నారు.సంబంధిత అధికారులు ప్రైవేట్ ఫైనాన్స్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఫైనాన్స్ తీసుకుంటే సమ్మర్ రూ. 1,00,000 తీసుకుంటే.. అందులోంచి రూ. 10,000 కట్ చేసుకొని రూ. 90,000 ఇస్తారు. అంతేకాకుండా మందు విందు దానికి సపరేటు ఇది ఇక్కడి పరిస్థితి.వీటిని తిరిగి 100 రోజులలో రోజుకు 1,000 రూపాయల చొప్పున మళ్ళీ లక్ష రూపాయలు వసూలు చేస్తారు. వ్యాపారులకు,ఉదయాన్నే డబ్బులు ఇచ్చి సాయంత్రం వసూళ్లకు దిగుతారు. ఒకవేళ అలా కట్టని యెడల తిరిగి ఇంతకు ముందు వడ్డీ.. అసలు కలిపి మళ్ళీ కొత్తగా ఇవ్వాలి. ఇలా మోసం చేస్తూ లక్షల్లో లాభాలను పొందుతూ సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారు. జోగిపేట పట్టణంలో దిన దినానికి ప్రైవేట్ ఫైనాన్స్లు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి.ఒక జోగిపేట లోనే కోట్లల్లో ఈ దందా నడుస్తుంటే జిల్లావ్యాప్తంగా ఏ రేంజ్ లో కొనసాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.వ్యాపారుల అవసరాలను అదనుగా భావించిన వడ్డీ వ్యాపారులు నడ్డి విరుస్తున్నారు. చిరు వ్యాపారులనే ప్రధానంగా టార్గెట్ చేసుకొని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్డగోలుగా తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్న పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతున్నట్లు ఉంది జోగిపేట లో ప్రైవేట్ ఫైనాన్స్ దళారుల దందా..! అవసరాలను బట్టి రూ. 3నుంచి రూ. 10వరకు వడ్డీ వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి అనుమతులను పొందకుండా దర్జాగా వడ్డీ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. ఒక నెల వారు తీసుకున్న వాయిదా డబ్బులు చెల్లించక పోతే వడ్డీకి మళ్లీ చక్రవడ్డీ వేసి, వ్యాపారుల నుంచి అధనంగా డబ్బులను ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారు. వడ్డీ భారాన్ని మోయలేక తీసుకున్న అప్పు డబ్బులు తిరిగి చెల్లించలేక నానా యాతనలకు గురువుతున్నారు. కొందరు ఆర్థిక స్తోమతలేక సకాలంలో కట్టని వారిపై వ్యాపారులు ఒత్తిడి పెంచడంతో ఆ అప్పులు తీర్చ లేక ఒత్తిడికి తాళలేక ఎవరికి ఫిర్యాదు చేసుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు లేకపోలేదు..! ఈ అంశాలపై పలు పత్రికల్లో కథనాలు రావడంతో తమకు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు వివరించడం ఎవరూ ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోవడం ఫిర్యాదు లేదని పోలీసులు పట్టించుకోక పోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారిందని చెప్పవచ్చు.గతంలో ఎలా ఉన్నా ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో సైతం వారిని మాత్రం వ్యాపారులు వదిలిపెట్టకపోగా వారి అవసరాలను అదునుగా చూసుకొని ఇష్టానుసారంగా అధిక మొత్తంలో వడ్డీలు వసూల్ చేస్తున్నారు. దీంతో చిరు వ్యాపారులు, సామాన్య, మధ్యతరగతి ప్రజల బ్రతుకులు భారంగా మారడంతో ఒకవైపు కరోనా ప్రాణభయం, మరోవైపు ఆర్థిక లేమితో బ్రతుకు భారంగా మారిన తరుణంలో తమకు ఆత్మహత్యలే శరణమంటూ వారు వాపోతున్నారు.

**చాపకింద నీరులా**

గతంలో అనేక మైక్రో ఫైనాన్స్ కంపెనీలు ఏజెంట్ల ద్వారా గ్రామాల్లో విచ్చలవిడిగా రుణాలు ఇచ్చేది. రుణాల వసూళ్లకు వారు ప్రజలకు వేధింపులకు గురిచేయడంతో ప్రభుత్వం మైక్రోఫైనాన్స్లపై ఉక్కుపాదం మోపింది. అయితే ప్రస్తుతం గుట్టు చప్పుడు కాకుండా చాపకింద నీరులా ఈ దందా కొనసాగుతోంది., జోగిపేట పట్టణంలో ఫైనాన్స్ వ్యాపారులు నిర్భయంగా వ్యాపారం నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా పాలనాధికారి, సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఫైనాన్స్ దందాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

**ఆన్లైన్ లోన్ యాప్ వేధింపులకు.. బలి కావాల్సిందేనా..?**

ప్రైవేట్ వ్యక్తుల ఫైనాన్స్ పరిస్థితి ఈ విధంగా ఉంటే ఆన్లైన్: లోన్ యాప్ లో లోన్లు కింద కూడా కొందరు అవసరం నిమిత్తం ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న వైనం ఆన్లైన్లో 50% పైగా కట్ చేస్తూ మిగిలిన డబ్బులు వారి ఖాతాలో ముక్కు ముఖం తెలియని ఆన్లైన్లోన్ యాప్ జమ చేస్తున్నారు ఇక్కడ నుండి అసలు కథ మొదలవుతుంది వారం, 15, 30, రోజులు పెట్టుకున్న వారు లోన్లు చెల్లించిన వారికి కనపడేది నరకయాతనే కొండంత దీనికోసం రోజు కొన్ని ఉత్తులేని ప్రైవేట్ నెంబర్లతో ఫోన్లు చేస్తూ మీరు ఇంకా డబ్బులు చెల్లించలేదంటూ మానసిక వేదనకు గురి చేస్తూ ఆత్మహత్య చేసుకుంట్టున్న సిగ్గుచేటు దీనికి నిదర్శనం.. లోన్ యాప్ వేధింపులకు ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఆందోల్ మండలం కన్సాన్పల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది గ్రామానికి చెందిన శ్రీకాంత్(21) సదాశివపేట లో ఉన్న ఎంఆర్ఎఫ్ కంపెనీలు ఉద్యోగ కార్మికులుగా పనిచేస్తున్నాడు. లోన్ యాప్ ద్వారా 20000 రుణం తీసుకున్నాడు రుణం చెల్లించాలని లోన్ యాప్ వారి వేధింపులకు 1.30 లక్షలు చెల్లించినప్పటికీ అవి లేదు లోన్ యాప్ వేధింపులు ఆగలేదు మనస్థాపానికి గురైన శ్రీకాంత్ గడ్డి మందు సేవించగా ఆత్మహత్యయత్నానికి యత్నించాడు వెంటనే కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు తర్వాత పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. హైదరాబాదులో ఆసుపత్రి పత్రిలో ప్రాణాపాయక ఉండి చికిత్స పొందుతున్నవారిపై లోన్ యాప్ నిర్వాహకుల అగా లేదని వేధింపులు మాత్రం ఆవలేదని కుటుంబ సభ్యులు ఆవేదనతో తెలిపారు ఇలాంటి లోన్ యాప్ లపై చర్యలు తీసుకొని లోన్ యాప్ లపై కేసులు నమోదు చేసి మిగిలిన వారి ప్రాణాలైనా కాపాడాల్సిన బాధ్యత పోలీస్ అధికారులపై ఎంతైనా ఉందని పలు బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## పగడాల భరత్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం.



ఖమ్మం ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి):సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పగడాల మల్లేష్ కుమారుడు పగడాల భరత్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. పగడాల భరత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న పువ్వాడ ఫోన్ ద్వారా పరామర్శించారు. భరత్ మృతి బాధాకరమని ఆయన అన్నారు.

మల్లేష్ ను మాజీ మంత్రి పిఎ సి హెచ్ రవి కిరణ్, మాజీ డిసిసిబి ఛైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ సుడా చైర్మన్ విజయ్ కుమార్, బీ ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు బీ ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు షేక్ హసీనా తదితరులు పరామర్శించి ఓదార్చారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో వంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**ఎకరాకు 80వేలు నష్టపరిహారం అందించాలి.**
**ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.**



ఖానాపురం ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంటలను నష్టపోయిన రైతులకు ఎకరాకు 80 వేల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం అందించి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో గురువారం విద్యుత్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన మొక్కజొన్న పంటలను ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాలిపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం మొక్కజొన్న పంటలను నష్టపోయిన రైతులు ఏమ్మా కుమారస్వామి, జాటోత్ బద్రు లను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో జరిగిన ఈ సంఘటన బాధాకరమని తెలుపుతూ పంటలను నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరాకు 80 వేల రూపాయల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోతు సదర్ లాల్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు జాటోతు బాలునాయక్, జాటోతు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతం బారిన పడ్డ కార్యకర్తను పరామర్శ.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి.**



ఖానాపురం ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త భూక్య రవి పక్షవాతం బారిన పడ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు పక్షవాతం బారిన పడ్డ వ్యక్తి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీ వెంట మీరు నమ్ముకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మీ కుటుంబానికి అండగా ఉంటారని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పిండి కుమార్, మాజీ అధ్యక్షుడు గాదుదుల జగ్గయ్య, ఉపాధ్యక్షుడు వెంకన్న, నాయకులు నరేష్, బద్రు, కందుల ఉపేందర్, లక్ష్మణ చారి, రాకేష్ స్టాలిన్, యాకుబ్అలి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి



రాయపర్తి ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి):మండలంలోని పెర్కవేడు రాగన్నగూడెం, రాయపర్తి, ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సందర్శించి కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు సిబ్బందితో తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన దాన్యం తీసుకొచ్చి గవర్నమెంట్ నిర్ణయించిన ధరను పొందాలని చెప్పడం జరిగింది,తేమ శాతం 17% కంటే తక్కువగా ఉంటే, వెంటనే కాంటాలు పెట్టి, ట్రాన్స్ పోర్ట్ చేసి, ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు డబ్బులు వచ్చే విధంగా చూడాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి , డిఎంఒ సంధ్యారాణి , డి సి ఎస్ ఓ శివప్రసాద్ రెడ్డి, తాహసిల్దార్ ఎం శ్రీనివాస్, డి పి ఎం భవాని , ఆర్ ఐ చంద్రమోహన్ , ఏపిఎం కిరణ్ కుమార్, సీసీలు దేవేంద్ర, అనిత, యాదగిరి, వివోలు రమాదేవి, మంగమ్మ, దివ్య, పుష్ప, శ్రీలత, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు .

## ఉరేసుకుని అనిల్ - దేవి దంపతుల మృతి

**ఆలస్యంగా వెలుగులోకి....**
**-మిస్సింగ్ కేసు చెందించిన పోలీసులు.**





బయ్యారం ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా గార్ల-బయ్యారం మండలాల సరిహద్దు పరిధిలో గార్ల మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన అనిల్-దేవి దంపతులు అంకన్నగూడెం అటవీ ప్రాంతంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.గత నెల మార్చి 9 తారీఖున తమ ఇద్దరు పిల్లలకు పాలలో పురగుల మందు ఇచ్చి హత్య చేశారు. అనంతరం వారు గ్రామం నుంచి పరారయ్యారు.తాజాగా అనిల్- దేవి బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నగరం బీట్ లోని దట్టమైన అడవి ప్రాంతంలో నిర్మానుష్య ప్రాంతంలో ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డారు.వారు ఇద్దరు ప్రేమవివాహం చేసుకున్న వాళ్ళు ఇద్దరు పిల్లలను ఎంధుకు చంపరో...! కూడా అర్థం కావడం లేదని ..! వారికి ఆర్థిక సమస్యలే వాళ్ళ మరణానికి కారణమా లేక,మరే ఇతర కారణాలు ఉన్నాయా గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల సమాచారం మేరకు అంకన్నగూడెం అటవీ ప్రాంతానికి చేరుకున్నగార్ల -బయ్యారం సిఐ రవికుమార్,గార్ల ఎస్ఐ జీనత్ కుమార్ తమ సిబ్బంది తో పాటు ,స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి శుక్రవారం ఘటనా స్థలాన్ని పరిశీలించి, బాదితులు పిర్యాదు మేరకు మృతుల శవాలకు పంచ నామా చేసి చనిపోయింది,అనిల్ -దేవి దంపతులే అని నిర్ధారణ చెసి వల్ల తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.అనంతరం కుళ్లిపోయిన మృత దేహలకు అక్కడే వాళ్ళ తల్లిదండ్రులు ఖననం చేశారు.

## రైస్ మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 12( వుదయం ప్రతినిధి )ప్రభుత్వం నిర్ణయించిన మేర సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అంద చేయని ఓ రైస్ మిల్ యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో గల సాయికృష్ణ రైస్ మిల్ ను ఇటీవలే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా అదనపు ( రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రైస్ మిల్ యజమాని రాజేందర్ రెడ్డి ప్రభుత్వానికి అందజేయాల్సిన 1.8 కోట్ల విలువగల సీఎంఆర్ బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు కలెక్టర్ గుర్తించారు. దీనిపై జిల్లా కలెక్టర్ రైస్ మిల్ యజమానిపై ధన్వాడ పోలీస్ స్టేషన్ లో సివిల్ సప్లై డిఎం దేవదాస్ తో ఫిర్యాదు చేయించారు. ఈ మేరకు ధన్వాడ పోలీసులు రైస్ మిల్ యజమాని రాజేందర్ రెడ్డి పై ఎఫ్ఐఆర్ చేసి నాన్ బైలబుల్ కేసు నమోదు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మిల్లర్లు ప్రభుత్వానికి నిర్దేశించిన మేర సీఎంఆర్ బియ్యం సరఫరా చేయకుండా పక్కదారి పట్టించినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఖరీఫ్ 2023-24 సిఎంఆర్ నేటికీ ఇవ్వలేదని, ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ పంపిణీ చేయనందుకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది.





ఖానాపురం ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మొక్కజొన్న పంటలు కాలి బూడిద అయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు రైతులకు తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలోని గురువారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ముగ్గురు రైతుల మొక్కజొన్న పంటలు పూర్తిగా కాలి బూడిదైనా పంటలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నాయకులతో కలిసి కాలి బూడిదైన మొక్కజొన్న పంటలను పరిశీలించి ముగ్గురు రైతులు ఏమ్మా కుమారస్వామి, జాటోత్ బద్రు, బుడిగే కుమారస్వామిలను పరామర్శించి మనోధైర్యం కల్పించి కాలిపోయిన వద్ద నుండె విద్యుత్ అధికారులతో మాట్లాడారు, నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో ప్రభుత్వం ద్వారా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూస్తామని నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జాటోత్ నరసింహ నాయక్, మాజీ వార్డ్ సభ్యుడు అజ్మీర రాజునాయక్, నాయకులు కోరే రాములు, వల్లే రవి, ఆరె సంపత్, రాజకుమార్, నాంచారి కుమార్, మహంకాళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల శాంఖారావం పూరించిన..... కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి...



అచ్చంపేట2024 ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మద్దిమడుగు పుణ్యక్షేత్రమైన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయాన్ని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లురవి తో పాటు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.తదనంతరం మద్దిమడుగు , మారేడుకు, ఇప్పలపల్లి, చెన్నంపల్లి, చిట్లంకుంట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గతంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసి నల్లమల్ల ప్రజలకు చాలా సుపరిచితులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయినటువంటి డాక్టర్ మల్లు రవి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారని కావున వచ్చే ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.డాక్టర్ మల్లు రవి గెలుపుతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోనీ అచ్చంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని హామీ ఇస్తున్నామని వ్యక్తం చేశారు.మల్లు రవి గెలుపుతో కృష్ణ నదిపై బ్రిడ్జి ,మద్దిమడుగు, ఇప్పలపల్లి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సాగునీరు, త్రాగునీరు సమస్యను అలాగే నెట్వర్క్ సమస్యను కూడా గెలిచిన మూడు నెలల్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ మల్లు రవి గెలుపుతో కేంద్రంలో భావి భారత యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానిగా ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాడు కాబట్టి మన నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలేవీ...?

**- అందుబాటులో ఉందని ఉచిత గాలి, నీరు..**
**- అధికారుల పర్యవేక్షణ కరువు**





మర్రిగూడ మండలంలోని పెట్రోల్ బంకుల్లో సౌకర్యాల లేమితో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే మర్రిగూడ మండల కేంద్రంలో, శివన్నగూడలో మరియు ఖుదాబక్ష్ పల్లిలో ఉన్న బంకుల్లో తప్పనిసరిగా కల్పించాల్సిన కనీస సౌకర్యాలైన ఉచిత గాలి, మంచినీరు మరియు మరుగుదొడ్ల సౌకర్యాలు లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఇంధనం ఖరీదు చేసే సమయంలో ఈ ఉచిత సేవలకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ సౌకర్యాల కల్పనలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఈ తతంగం నడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పేక్షక పాత్ర వహించడం విస్మయానికి గురిచేస్తోందని ప్రజలు వాపోతున్నారు.ఓవైపు పెట్రోలు కల్తీ ... మరోవైపు కొలతల్లో తేడాలు...అంతేకాకుండా కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం...ఇదీ మండలంలోని పెట్రోలు బంకుల్లో పరిస్థితి. ఎక్కడా నిబంధనలు పాటించిన దాఖలాలు కనిపించవు. త్వరగా గమ్యం చేరాలనే వినియోగదారుడి ఆరాటం...అవగాహన లోపం... బంకుల యాజమాన్యాలకు కలసివస్తోంది. ఇదే కల్తీకి...నిబంధనలు పాటించకపోవడానికి ఊతమిస్తోంది.

**తనిఖీల ఊసే లేదు**

వాస్తవానికి ఏరోజుకారోజు బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ ధరలను ప్రదర్శించాలి. పెట్రోల్, డీజిల్‌లో నాణ్యత కొరవడితే ఏ అధికారికి ఫిర్యాదు చేయాలి? ఎవరిని సంప్రదించాలి? వంటి ఫోన్ నంబర్ల వివరాలు నోటీసు బోర్డులో ఉంచాలి. కానీ కొద్ది బంకుల్లోనే ఇటువంటివి పాటిస్తున్నారు. వాస్తవానికి తమ పరిధిలో ఉండే బంకులను తూనికలు కొలతల శాఖ అధికారులతో పాటు స్థానిక రెవెన్యూ సిబ్బంది నిత్యం తనిఖీ చేయాలి. సంబంధిత ఆయిల్ కంపెనీ ప్రతినిధి సైతం సందర్శిస్తుండాలి. పెట్రోల్, డీజిల్ నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షిస్తుండాలి. కానీ ఇవేవీ మండలంలో జరగడం లేదు. అసలు తనిఖీలే ఉండవు. ఎక్కడైనా ఆరోపణలు వచ్చినా... వాహనదారుల నుంచి ఫిర్యాదులు వచ్చినా అధికారులు హడావుడి చేస్తున్నారు. తరువాత ఆ మాటే మరిచిపోతున్నారు. అసలు జిల్లాలో తూనికలు, కొలతల శాఖ ఒకటి ఉందన్న విషయమే తెలియడం లేదు. బయటకు సిబ్బంది కొరత అని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కానీ నెలనెలా మామూళ్లు అందడం వల్లనే చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వివరణకై స్థానిక ఎమ్మార్వోను ఫోన్లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

**ఆరు రకాల సేవలు తప్పనిసరి**

బంకుల వద్ద ఆరు రకాల సేవలు అందుబాటులో ఉండాలి. లేకుంటే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకోవచ్చు. వినియోగదారుడికి ఇబ్బందులు తలెత్తితే డీలర్‌షిప్ కూడా రద్దు చేసే అవకాశముంది. కానీ ఈ సేవలపై వినియోగదారులకు అవగాహన ఉండడం లేదు.

1. పెట్రోల్, డీజిల్ నాణ్యతను సరిచూసుకోవచ్చు. బంకుల వద్ద ఫిల్టర్ పేపర్ టెస్ట్ అందుబాటులో ఉంచాలి. ఆ పేపరుపై రెండు మూడు చుక్కలు పెట్రోల్ వేస్తే అది ఆవిరైపోతే నాణ్యత కలిగినదిగా గుర్తించవచ్చు. అదే మరకలుగా మిగిలిపోతే కల్తీ జరిగినట్టు నిర్ధారించవచ్చు.
2. సాధారణంగా పెట్రోల్ బంకులకు సమీపంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. అటువంటి సమయంలో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అవసరం. అందుకే బంకుల వద్ద తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలి.
3. అత్యవసర, అనారోగ్య సమయాల్లో సమాచారం అందంచేందుకు బంకుల వద్ద ఫోన్ అందుబాటులో ఉంచాలి. అటువంటి పరిస్థితుల్లో వచ్చిన వారికి అన్నివిధాలా అండగా నిలవాలి.
4. దూర ప్రాంత ప్రయాణికుల కోసం మరుగుదొడ్లు, స్నానపు గదులు అందుబాటులో ఉంచాలి. వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చూసుకునే బాధ్యత యాజమాన్యాలదే.
5. దాహంతో వచ్చేవారికి తప్పకుండా నీరందించాలి. ఇందుకుగాను పరిశుభ్రమైన వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటుచేయాలి. ప్రయాణికులు, వాహన చోదకుల దాహార్తిని తీర్చడమే కాకుండా నీరు బయటకు తీసుకెళ్లేందుకు అవకాశమివ్వాలి.
6. వాహనాలకు సంబంధించి టైర్లకు గాలిని ఉచితంగానే కొట్టాలి. ఇందుకు ఎటువంటి రుసుం తీసుకోకూడదు. ఎక్కడైనా సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే యాజమాన్యం చర్యలకు ఉపక్రమించాలి. కానీ సిబ్బంది కొరత సాకుగా చూపుతోనో... యంత్రం సరిగా పనిచేయదనే పేరుతోనో ఎక్కడా గాలిని ఉచితంగా కొట్టే అవకాశం ఉండడం లేదు.

**అధికారుల పర్యవేక్షణ కరువు..**

బంకుల వద్ద ఎన్నో సౌకర్యాలు కల్పించాల్సిన హక్కులు ఉండి కూడ ఏ ఒక్కటి కూడ కల్పించటం లేదు. ముఖ్యంగా బంకులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవటం వలన వారి ఇష్టారాజ్యంగా అవుతుంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేరు. ఇకనైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

– వేంకటంపేట ఆంజనేయులు, మర్రిగూడ

**అవగాహన కల్పించాలి..**

బంకుల్లో ఉన్న సౌకర్యాలను వినియోగించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలి. పెట్రోలియం మంత్రిత్వ శాఖ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలి. అన్నింటికి కలిపి చమురుకు ధరలు చెల్లిస్తున్నారు. కానీ వాటిని మాత్రం వినియోగించుకునే పరిస్థితి లేదు. ఇది చాలా దారుణం.

– ఈద అభిలాష, మర్రిగూడ

**ఫిర్యాదుల పెట్టెలు కనిపించవు**

బంకులపై ఫిర్యాదు చేసేందుకు కనీసం ఫిర్యాదుల పెట్టెలు కానీ, రిజిష్టర్లు కానీ బంకుల వద్ద ఎవరికి కనిపించవు. అధికారులకు ఫోన్ చేస్తే స్పందించరు. ప్రజల హక్కులను కూడ వినియోగించుకోలేకపోతున్నారు. బంకుల పై అధికార యంత్రాంగం ఉందా లేదా అనిపిస్తుంది.

– అంబల్ల రమేష్, భీమనపల్లి

## కాలేజ్ అఫ్ ఎక్సలెన్స్ లో సీట్ సాధించిన మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి





కాసిపేట ఏప్రిల్ 12 (వుదయం విలేకరి)గిరిజన సంక్షేమశాఖ ద్వారా నిర్వహిస్తున్న అత్యుత్తమ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు నిర్వహించిన రెండు ఫేస్ ల పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన మోదితే.పవన్ కుమార్ అనే పదవ తరగతి గిరిజన విద్యార్థి భద్రాద్రి కొత్తగూడెం కిన్నెరసాని కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సీట్ సాధించాడు. ఈ సందర్భంగా అతనిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీరా నరసింహ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. మిగతా విద్యార్థులు పవన్ కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి ప్రవీణ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు నరసింహ

## వేసవి దాహాన్ని తీర్చేందుకు బోరు మరమ్మత్తులు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది



శాయంపేట మండల ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): పరిధిలో ప్రజలకు వేసవి దాహాన్ని తీర్చేందుకు గ్రామపంచాయ సిబ్బంది మరమ్మత్తులు అలాగే తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేత్రస్థాయి నీటి లభ్యత సరఫ రాలపై అధికారులు ఆదేశించిన ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బంది పైపులైన్ లీకేజీ అరికట్టడం కోసం, నీటి వృధాను, పనిచేయని పంపులు బోర్ పంపులు వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశాలు ఇచ్చిన అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మధిర ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి):మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం లో ఈనెల 17న శ్రీరామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముదిగొండ మండల పరిధిలో గల ముత్తారం గ్రామంలో కొలువైన సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగే సీతారామ కళ్యాణం వాల్ పోస్టర్ ను దేవాలయ ఇన్చార్జి ఈవో రెంటాల సమత ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామనవమి పండగ వేడుకలు ఈనెల 16 నుండి ప్రారంభమవుతాయన్నారు ఎండాకాలం నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## బిజెపి పార్టీలోకి పలువురు చేరికలు...

**భారతదేశానికి బిజెపి పార్టీ రక్షణ కవచం**
**ఖమ్మం పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద రావు**



ఖమ్మం ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి):ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల వన్ టౌన్ లోని సంభాని నగర్ మరియు పార్సీ బంధం లో బిజెపి పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు సమక్షంలో ఆ ప్రాంతానికి చెందిన పలువురు బిజెపి పార్టీలో చేరారు. ఆ ప్రాంతానికి చెందిన మద్దినేని వెంకటేశ్వర్లు ,నమ్మక మధు, రామారావు ఆధ్వర్యంలో పలువురు ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన, విధానం మెచ్చి బిజెపి పార్టీ ప్రజలతో మమేకమై అభివృద్ధి వైపు పయనించడం వంటి అనేక కార్యక్రమాలు నచ్చి సుమారు 100 కుటుంబాలు భాజపా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురు రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**
**మతోన్మాద బిజెపి మోడీని**
**వచ్చే ఎన్నికలలో ఓడించడమే**
**మహాత్మ జ్యోతిరావు పూలే కి ఇచ్చే నివాళి**
**ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొనుకుల సుధాకర్**

మధిర ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): ముదిగొండ:భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మాచ్చావీరయ్య భవనంలో బోడ వెంకట్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.



చదువు ఒక్కటే స్వర రోగ నివారిణిగా తలచి ప్రతి ఒక్కరికి అక్షర జ్ఞానం అందించే క్రతువుకు దేశంలో తొలిసారి నాంది పలికిన సంస్కర్త.ప్రగతికి పురోగమనానికి చైతన్యానికి ప్రత్యేక దీపిక జ్యోతిరావు పూలే అని కొనియాడారు.సామాజికవిప్లవకారుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు విద్యార్థులతో కలిసి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, కోసం వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది శ్రీ. మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు . వారి యొక్క జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని మాట్లాడారు నేటితరం విద్యార్థులు యువత వారి పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని వారు కోరారు. ఈ సందర్భంగా మతోన్మాదం బిజెపి మోడీని వచ్చే ఎలక్షన్లలో ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోషేక్సాదిక్,పుచ్చకాయల వినయ్, బి వీరబాబు, సాయికుమార్, భరత్, మల్లారపు మహేష్, తిలక్, సాయి, షేక్ జహీర్, యాకూబ్ పాషా, నాగరాజు , కార్తీక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమాలు



కాసిపేట ఏప్రిల్ 12 (వుదయం విలేకరి) కాసిపేట మండల కేంద్రంలోని రేగులగూడ గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపడుచులు ఉపవాస దీక్షతో పాల్గొని అయ్యగారు చెప్పిన విధంగా మంత్రాలు పటిస్తూ భక్తిపారవశంతో మునిగిపోయారు. అనంతరం శ్రీ సీతారాముల వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు శ్రీమతి కొడాప లలిత , శ్రీమతి శ్రీ కొడాప సంజన-క్రిష్ణ కుమార్(దంపతులు), లచ్చన్న(అయ్యగారు), భక్తులు మడావి శంకర్, కుంరం యశ్వంతరావు, గేడం వాసుదేవ్, కొడాప గణపతి, సీడం శర్మాజీ, కుంరం వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాసిపేట ఏప్రిల్ 12 (వుదయం విలేకరి)మండల వ్యాప్తంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు కాసిపేట, ఏఈ స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కొండాపూర్ ఉప కేంద్రం పరిధిలో ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 33/11 కేవీ మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందని కావున మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.

## అనారోగ్యానికి గురైన వ్యక్తికి 5000 ఆర్థిక సహాయం

**బీ ఆర్ఎస్ నాయకులు గండికోట రాజు**



వెల్దండ ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని తిమ్మినొనిపల్లి గ్రామానికి చెందిన ఎక్లాస్కాన్ పేట శివ ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ యన్నం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు సమాచారం తెలుసుకున్న తిమ్మినోని పల్లి భిఆర్ఎస్ నాయకుడు గండికోట రాజు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న శివను పరామర్శించి ఐదువేల5000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు ఆపదలఅండగా నిలిచిన గండికోట రాజు కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## తక్షణమే లింకు రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

**లింకు రోడ్ల గ్రామాల తండాల ప్రజలతో నిరసన.**
**ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో.**

ఖానాపురం ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గతంలో తాండలను ప్రధాన రహదారికి అనుసంధానం చేస్తూ శాశ్వత రహదారుల నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసినా బీటీ రోడ్లను తక్షణమే నిర్మాణం చేయాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వేపచెటుతండా, మంగళవారి పేట, కోర్తిమాటుతండ, మర్నానాగిబోడుతండా, బోటి మీదితండా, బుధరావుపేట ఇంటర్నల్ రోడ్స్, టేకులతండా లలోని లింకు రోడ్లన్నీటిని త్వరగా నిర్మాణపు పనులను ప్రారంభించాలని ఎంపీపీ ఆయా గ్రామాల తండాల వాసులతో కలిసి రహదారులపై పూలు చల్లి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో సాంక్షన్ అయిన రోడ్ల నిర్మాణం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వము ఎమ్మెల్యే ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ లింకు రోడ్లపై ప్రజలు నడిచే పరిస్థితి లేరని తక్షణమే లింకు రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ భూషబోయిన రాజు, మాజీ జెడ్పిటిసి గుగులోత్ బాలునాయక్, క్లస్టర్ బాధ్యులు జాటోత్ సోదరులాల్, లాదినేని ఎల్లయ్య, మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్, లావుడియా రమేష్, భూక్యా పద్మావతివెంకన్న, గుగులోత్ పద్మఅశోక్, గూగులోతు సుమన్, గ్రామపార్టీ అధ్యక్షులు ఎస్ కే యాకూబ్ పాషా, పైండ్ల యాదగిరి, బిచ్యనాయక్, ప్రవీణ్, నాయకులు పగడాల రామ్ నర్సింహారెడ్డి,మూడు కేత్య, రమేష్, హేమ,రవి, రెడ్యా, బిక్షపతి, రాములు, కిషన్, బాలు, హరిచంద్ర, వెంకన్న, క్రాంతి, నీల, కృష్ణ, సురేష్, సతీష్, భద్రమ్మ, బుజ్జమ్మ, పుల్సింగ్, అరుణ్, లాలు, కీమా, మమతా, సరిత, ఈర్య, నర్సయ్య, లింగ్యనాయక్, రవికుమార్, లక్ష్మణ్, కుమార్, శ్రీరాములు, రాము, కొట్య, కొబల్, పసునూరి వెంకన్న, బాలకృష్ణ, శ్రీను, నర్సింహ, వెంకన్న, అశోక్, జానీ, సుధాకర్, పరుశరాములు, ప్రశాంత్, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.







# భారత రాజ్యాంగం కాపాడుట కోసం కృషి చేయాలి.



ధర్మసాగర్ ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండలం లోని పెద్ద పెండ్యాల గ్రామంలో సిపిఐ మండల సమితి సమావేశంలో కర్రె బిక్షపతి మాట్లాడుతూ, సనాతర ధర్మం హిందువుల దేశంగా ఆర్ఎస్ఎస్ బిజెపి మూడవసారి అధికరణకు వచ్చిన వెంటనే భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదరాజ్యాంగ ను తీసుకువస్తామని ప్రకటన వెనుక దేశ ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు భారత రాజ్యాంగాన్ని కాపాడు కోసం ఈ పార్లమెంటుఎన్నికల్లో బిజెపిని ఓడించింది. ప్రజాస్వామ్యవాదులను గెలిపించండి. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి 10 సంవత్సరాల నడుస్తున్న అభివృద్ధి కుంటుపడిందని దేశ ఆర్థిక వ్యవస్థ చిన్న బిందమైందని. దారిద్ర దిగవరేఖకు కోట్లాదిమంది రెండు పూటలా భోజనం చేయలేని దీనస్థితి నెలకొందని... నిరుద్యోగ వ్యవస్థ పెరిగిపోయిందని.. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు బిజెపి హామీ నీటిమూటల తయారందని... రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించక మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను నానా ఇబ్బందులు పెట్టారని.దేశ రాజధాని లో వేలాది మంది రైతులు సంవత్సరం పాటు తమ నిరసనలు తెలియజేయడం జరిగిందని, వందలాది మంది రైతులు చలికి వర్షానికి ఎండకు తట్టుకోలేక అనారోగ్యం పాలై చనిపోయారని వారి కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.

దేశంలో వేగంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టబడుదాలకు అప్పనంగా కట్టబెడుతున్నారని లక్షల కోట్ల రూపాయలు రైతుల పేరుమీద తమ రుణాలు మాఫీ చేశారని ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ రిజర్వేషన్లు ఉనికికే ప్రమాదం ఏర్పడిందని,జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కు నిధులను కేటాయించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యవసాయ కూలి పనులు నత్తనడక నడుస్తున్నాయని అనేక లోపాలతో ఈ చట్టం నడుస్తుందని సంవత్సరానికి 200 రోజులు జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దేశ స్వాతంత్రం వచ్చి పేదవాడుగా మరింత పేదవాడుగా ధనికుడు మరింత ధనికుడుగా అంతరాలు విరిగిపోయి ప్రపంచ కుబేర్లలో ఆదాయం అంబానీ ఉండడం వెనుక ఈ కేంద్ర ప్రభుత్వ విధానాల నిదర్శనం అని ప్రజల సంక్షేమం మరిచిందని ఆయన ఆవేదన.వ్యక్తం చేశారు

. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విపక్ష పార్టీల నాయకులను ముఖ్యమంత్రి ఈ డి .సి బి ఐ ప్రభుత్వ రంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని భారత సమాఖ్య విధానాన్ని కాల రాస్తున్నారని ప్రజాస్వామ్యం లౌకికవాదం భారత రాజ్యాంగాన్ని కాపాడ కోసం ప్రజల . చైతన్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. ఈ సమావేశానికి రాజారపు రాజు. అధ్యక్షతన జరిగినది.. ఈ సమావేశంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్. జిల్లా కార్యవర్గ సభ్యులు మునగల బిక్షపతి. కొట్టే వెంకటేష్ రాజా రత్నం గోకారపు రాజయ్య దేవయ్య. గట్టయ్య భూషణం.. తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి :

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,



రామగుండం పోలీస్ కమీషనరేట్,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ గారు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపోందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్చందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా ఖరీఫ్ ధాన్యం నిలువలను భారత ఆహార సంస్థకి తరలించాలి.

## -అదనపు జిల్లా కలెక్టర్ బి మధుసూదన్ నాయక్ రైస్ మిల్లర్లకు ఆదేశం.



ఖమ్మం ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి):నిర్దేశిత గడువులోగా రైతుల నుంచి సేకరించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలను మరాడించి బియ్యంని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ మిల్లర్లను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామం సత్య నారాయణ సిల్కీ రైస్ మిల్, కూసుమంచి మండలం దక్షిణామూర్తి రైస్ మిల్లు, నేలకొండపల్లి మండలం సహస్ర ట్రేడర్స్, ముదిగొండ మండలం శ్రీ సత్య సాయి రైస్ మిల్ లను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ధాన్యము మరాదిమ్మిచి బియ్యంను భారత ఆహార సంస్థకు చేరే విధంగా మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించని మీల్లులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.మిల్లుల యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.

# ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ.

- ఉత్తమ బహుమతులను సాధించిన శ్రీ చైతన్య, తారక రామ నగర్ క్యాంపస్ విద్యార్థులు.
- డా" బి కల్పన చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతుల అందజేత.





తిరుపతి , ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి). ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐ ఎన్ టి ఎస్ ఓ) వెల్లడించిన సెకండ్ లెవెల్ ఫలితాల్లో తిరుపతి జోన్ తారకరామా నగర్ క్యాంపస్ శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనపరిచారు . ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఏజీఎం సురేష్ ఆధ్వర్యంలో, పద్మావతి మహిళా యూనివర్సిటీ లెక్చర్ డా" బి కల్పన చేతుల మీదుగా విద్యార్థినీ , విద్యార్థులకు బహుమతులను, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఇందులో భాగంగా లెక్చర డా" బి కల్పన మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను గురువులు యొక్క విలువను విద్యార్థులు తెలియజేశారు . ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, జోనల్ కోఆర్డినేటర్ ఏ బాలాజీ, అకాడమిక్ డీన్ పార్థసారథి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయోమయంలో ఉపాధ్యాయులు..

**నేటితో టెట్ దరఖాస్తుల స్వీకరణ ముగింపు**
**మార్గదర్శకాల కోసం ఎదురుచూపులు**
**బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు**



ఖమ్మం ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి):ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగింపునకు నోచుకోవడం లేదు. 2023 జనవరిలో ప్రారంభమైన ఈ తంతు కోర్టు కేసులతో ఆగుతూ.. సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులు జీవో నంబరు-5 మార్గదర్శకాల ప్రకారం 2023 సెప్టెంబరులో స్టే ఎత్తివేయడంతో తిరిగి ప్రారంభమైంది. ఇందులో భాగంగా పీజీ హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు, పదోన్నతులు జరిగాయి. కొందరు ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంటు పదోన్నతులకు టెట్ తప్పనిసరి అని హైకోర్టులో కేసు వేయడంతో టెట్ ఉండాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా ఉపాధ్యాయ పదోన్నతులకు టెట్ తప్పనిసరి అని ఎన్‌సీటీఈ స్పష్టం చేయడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించాల్సి వస్తే సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోయే అవకాశముందని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆరోపించడంతో ఈ ప్రక్రియను విద్యాశాఖ నిలిపివేసింది. ఈ సందర్భంగా నూతన ప్రభుత్వం టెట్ ప్రకటన వెలువరించినప్పటికీ ఉపాధ్యాయులు టెట్ రాయాలా? వద్దా..? అనే దానిపై మార్గదర్శకాలు ఇంకా రావల్సి ఉంది. దీంతో ఉపాధ్యాయ వర్గాలు అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో మొత్తం 1480 మంది ఉపాధ్యాయులున్నారు. వీరిలో 620 మంది స్కూల్ అసిసెంట్లు ఉన్నారు. మిగిలిన వారు ఎస్‌జీటీలు, భాషా పండితులు, పీఈటీలు ఉన్నారు. పదోన్నతులు పొందేవారు 180 మంది ఉంటారు. విద్యాశాఖ వారం రోజుల క్రితం షెడ్యూల్ విడుదల చేస్తూ, ఉత్తర్వు నంబరు 36 ప్రకారం మార్గదర్శకాలు విడుదల చేసింది. గడిచిన మార్చి 27వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు దరఖాస్తులు గడువు విధించారు. మే 20 నుంచి జూన్ 3 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. కానీ టెట్‌పై స్పష్టత ఇవ్వలేదు. ఉత్తర్వు నంబరు 36లోని 12వ కాలంలో 2010 కంటే ముందు సర్వీసులో నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదనే విషయం తొలగించింది. ఉపాధ్యాయులంతా పదోన్నతుల కోసం టెట్ రాయాలని పరోక్షంగా సూచించింది. ఎటువంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఇచ్చిన ప్రకటనలో ఉపాధ్యాయులు టెట్ రాయడానికి కొన్ని మార్గదర్శకాలు ఇస్తే బాగుండేదని, సాధారణ టెట్ కాకుండా ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహిస్తే మేలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

# టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లనుండి బీజేపీ లో భారీగా చేరిన పలు కుటుంబాలు.

**వైరాలో కమలం వికాసం... ఖమ్మం అభివృద్ధికి తొలి మెట్టు.**
**ఒక్కసారి అవకాశం ఇవ్వండి...!!**
**అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతా...**
**ఖమ్మం బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు**



వైరా ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి):వైరా నియోజక వర్గం బీజేపీ నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీల నుండి 55 కుటుంబాలు బీజేపీ లో చేరారు. నరేంద్ర మోడీ పాలన పట్ల ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ రోజు బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ బీజేపీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ ముస్లిం లకు వ్యతిరేకమని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, కానీ ట్రిపుల్ తలాక్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో ముస్లిం మహిళలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. బీజేపీ అందించే ఎన్నో సంక్షేమ పథకాల కారణంగా మహిళలు తమ స్వయం ఉపాధితో జీవించవచ్చని తెలిపారు. మూడవ సారి నరేంద్ర మోడీ 400 సీట్లలో ప్రధాని అవ్వడం తథ్యం అన్నారు. వారికి ఖమ్మం సీటు ను బహుమతిగా ఉస్తామని పార్టీలో చేరినవారు హామీ ఇచ్చారు. షేక్ నభి, బానోత్ రాము, షేక్ హలీం షేక్ మహబూబ్ సాబ్, ఎస్ కే బాబు భూక్య లక్ష్మారావు భూక్య కృష్ణ భూక్య మంగ్య ఎల్లయ్య, తదితరు కుటుంబాలు ఈ రోజు పార్టీలో చేరినారు, ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కర్యదర్శి భూక్యా శ్యామ్ సుందర్ నాయక్, నున్నా రవి, చింతనిప్పు రామారావు, దుద్దుకూరి కార్తీక్, జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**
**కొత్తగూడ గంగారం మండలాలకూ సాగు నీరు అందించే బాధ్యత నాది**
**మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్**





కొత్తగూడ ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి ):కేంద్రం లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను ఆగం చేసే నల్ల చట్టాలను తీసుకువచ్చిందనీ , కార్పొరేట్?కంపెనీలకు రెడ్ కార్పెట్ వేసిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క విమర్శించారు. గురువారం రోజున కొత్తగూడ మండలంలోని వెలుబెల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన కొత్తగూడ గంగారం మండల కాంగ్రెస్? ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్?గాంధీ దేశం కోసం త్యాగం చేశారని, వారి వారసత్వంతో సోనియా, రాహుల్?గాంధీ ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి రాహుల్ ను ప్రధాని చేయడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేశామని వెల్లడించారు.

పార్లమెంట్?ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.కొత్తగూడ గంగారాం మండలాలను మరింత అభివృద్ధి చేయాలంటే మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ కార్యకర్తలకూ పిలుపు నీచ్చారు.రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిన మాటమేరకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను మాటాతప్పకుండ మాడీమాతిప్పకుండా అమలు చేశామన్నారు. ఇంకా రానున్న రోజుల్లో అనేక పథకాలు అమలు చేయబోతున్నామని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మిగతా పథకాలు అమలుచ్చేస్తామని అన్నారు. కొత్తగూడ గంగారం మండలాల ఎన్నో ఏండ్ల కళ రెండు పంటలకూ సాగు నీరు అందించడం. పాకాల సరస్సు నుండి కొత్తగూడ గంగారం మండలాల గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు నీరు అందించేదుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది అని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం తప్ప మాట తప్పేది లేదని తప్పకుండ సాగు నీరు అందించి తీరుతం అని అన్నారు. గత తొమ్మిది ఏండ్ల బి ఆర్ ఎస్, బీజేపీ పాలనలో నాయకులు ఈ ప్రాంతానికి ఒరగబెట్టిన అభివృద్ధి ఏమిలేదనీ అన్నారు.

ఇప్పటి వరకు 100 కోట్ల రూపాయల నిధులు కేటాయించారాని ప్రతి గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణంకై, అదే విధంగా ఆలయ ప్రాంగణలాకై నిధులు కేటాయించామని ఎలక్షన్ కోడ్ అనంతరం మిగతా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని తెలిపారు. అదే విధంగా రానున్న రోజుల్లో పాకాల నుండి సాగు నీరుతో, త్రాగు నీరు అందించి తిరుతాం అని ఈ సందర్బంగా తెలిపారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారికీ మంత్రి సీతక్క పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్,కొత్తగూడ గంగారం మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఎం అభ్యర్థి గెలుపుకై ప్రచారం..

**- ఉపాధి హామీ కూలీల ఓట్లకై అభ్యర్థన**



మర్రిగూడ, ఏప్రిల్ 12, (వుదయం ప్రతినిధి):రానున్న లోక్సభ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి బండి జహంగీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఇందుర్తి గ్రామపంచాయతీలో జాతీయ ఉపాధి హామీ కూలీలకు ఆ పార్టీ కరపత్రం అందజేసి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండా పార్టీని పార్లమెంటుకు పంపి ప్రజల గొంతుకను వినిపించాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల నుండి మతతత్వ విధానాలతో బిజెపి ప్రభుత్వం వివిధ రంగాలను నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి లాభం లేదని, ఇచ్చిన హామీలను వాళ్లు విస్మరించారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రామచంద్రం నరసింహ, అనంతుల నర్సింహ, సుదర్శనమ్మ, సత్యనారాయణ, రాములమ్మ కవిత, ఇందిరమ్మ, మట్టమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులందరు సమన్వయంతో పనిచేయాలి...

## : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12,(వుదయం ప్రతినిధి ),టీపీసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డిని వారి కార్యాలయంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, శ్రీ హర్ష ఆమంచి, మురిగేశ్, ఉదయ్, సురేంద్ర కుమార్ యాదవ్,ఆయా డివిజన్ల ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి పార్టీలో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ పాత, కొత్త నాయకులందరూ సమన్వయంతో పనిచేసి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి....

## రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్.



జగిత్యాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా డివిజన్ మండల గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పుస్తకాలను హరి అశోక్ కుమార్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలన్నారు వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి భవన నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు అన్ని మున్సిపాలిటీల్లో వృద్ధుల కోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని టాస్కా కేంద్ర కార్యాలయంకు ప్రభుత్వ భవనం తగు సౌకర్యాలతో కేటాయించాలని రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని తల్లిదండ్రుల వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని పార్లమెంట్ లో పెట్టి ఆమోదింపజేయాలని కోరారు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీలుగా వృద్ధులకు ప్రత్యేక క్యూ సదుపాయం కల్పించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారి వికాస్ రాజ్ కు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించామన్నారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి బొల్లం విజయ్ ఎండి యాకూబ్ కోశాధికారి వి ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి అశోక్ రావు కే సత్యనారాయణ సంయుక్త కార్యదర్శులు బొబ్బాటి కరుణ విట్టల్ రాజ్ గోపాల్ చారి కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి రాజ్ మోహన్ మెట్ పల్లి అధ్యక్షులు ఓజ్జెల బుచ్చిరెడ్డి కార్యదర్శి సౌడాల కమలాకర్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు పి సతీశ్ రాజ్ కార్యదర్శి మానాల కిషన్ కోశాధికారి సింగం గంగాధర్ జిల్లా డివిజన్ మండల గ్రామాల సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు

# కూన శ్రీశైలంగౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ బస్తీలకు చెందిన ప్రజలు, పలు సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిదులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కూన శ్రీశైలం గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీశైలం గౌడ్ కు అభినందనలు తెలియజేస్తున్నారు. పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు వివిధ కాలనీకి చెందిన ప్రజలు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి స్థానికంగా ఉన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్, సీనియర్ నాయకులు ఆవుల జగదీష్ యాదవ్, జగన్ యాదవ్, నాగరాజ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మిలియన్ల మంది దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడుతున్నారు

హైదరాబాద్, ఏప్రిల్ 12, 2024: మధుమేహం, ఊబకాయం మరియు ఫ్యాటీ లివర్ వ్యాధి వంటి దీర్ఘకాలిక జీవక్రియ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా భయంకరమైన రీతిలో పెరుగుతున్నాయి. భారతదేశంలోనే, 100 మిలియన్ల మందికి పైగా ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారు. అదృష్టవశాత్తూ, వ్యక్తిగతీకరించిన సంరక్షణతో పాటుగా సమకాలీకరించబడిన ఆరోగ్య సంరక్షణ సాంకేతికతలలో పురోగతులు చిగురాశను కలిగిస్తున్నాయి. ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ చెప్పేదాని ప్రకారం, ప్రపంచ జనాభాలో దాదాపు 11% మందికి మధుమేహం ఉంది, భారతదేశం లో ఈ ప్రభావం చాలా ఎక్కువగా వుంది. ఇది అధిక ఆరోగ్య సంరక్షణ ఖర్చులు, జీవన నాణ్యతను తగ్గించడం మరియు తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. నూతన సాంకేతికత – డిజిటల్ ట్విన్స్ – దీర్ఘకాలిక వ్యాధులను ఎదుర్కోవడానికి తోడ్పడుతుంది. మీ ప్రత్యేకమైన జీవక్రియ యొక్క డిజిటల్ ప్రతిరూపాన్ని ఊహించుకోండి. ఇది సంపూర్ణ శరీర డిజిటల్ ట్విన్ చేస్తుంది. ధరించగలిగే సెన్సార్లు, రక్త పరీక్షలు మరియు వ్యక్తిగత ప్రాధాన్యతల నుండి 3,000 డేటా పాయింట్లను సేకరించడం ద్వారా, ఈ సాంకేతికత ఆరోగ్యానికి వ్యక్తిగతీకరించిన రోడ్‌మ్యాప్‌ను సృష్టిస్తుంది. హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్, సంపూర్ణ శరీర డిజిటల్ ట్విన్ యొక్క పరివర్తన సామర్థ్యాన్ని వివరిస్తూ, "సాంప్రదాయ 'వన్–సైజ్–ఫిట్స్–అల్' విధానం దీర్ఘకాలిక వ్యాధులకు పనిచేయదు. డేటా మరియు అధునాతన సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా డిజిటల్ ట్విన్స్ తో ప్రతి రోగి యొక్క నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళికలను రూపొందించవచ్చు. ఈ విధానం రోగి ఫలితాలను మరియు జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉంది..." అని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్ డాక్టర్ గంగా కిరణ్ మాట్లాడుతూ , " సంక్లిష్టతలను నివారించడం మరియు మందుల పై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా, ఈ సాంకేతికత రోగులకు మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు గణనీయమైన రీతిలో ఖర్చును ఆదా చేస్తుంది..." అని అన్నారు.

# ఆర్ఎంపి వైద్యులకు తక్షణమే శిక్షణను అందించాలి

## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రథమ చికిత్సలు

## అధ్యక్ష కార్యదర్శులు మోహన్,సాగర్



ముధోల్, ఏప్రిల్12 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం సూచించిన నిబంధనలు ప్రకారమే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి పిఎంపి వైద్యులు ప్రథమ చికిత్సలు కొనసాగించాలని భైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ తెలిపారు, శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపీల సమావేశంలో ఆయన మాట్లాడారు, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల ఆరోగ్య రక్షణకై ఆర్ఎంపీలు పీఎంపీలు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీల సంక్షేమం కోసం తక్షణమే శిక్షణ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ఎంపీల శిక్షణ ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరారు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు వైద్య ఆరోగ్యశాఖ సూచనలను నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు, గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా ఆర్ఎంపి వైద్యులు ఆరోగ్య రక్షణకై ఎంతో శ్రమ పడుతున్నారని అన్నారు, ఆర్ఎంపి పిఎంపీలు అర్హత లేకున్నా తెలిసి తెలియని వైద్య చికిత్సలు అందించినట్లయితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు, కేవలం ప్రథమ చికిత్సలను మాత్రమే నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు, ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్ముల సాగర్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిరక్షణ చేస్తున్నటువంటి గ్రామీణ వైద్యులను సంక్షేమ పథకాలలో భాగస్వాములు చేస్తూ, ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు శిక్షణను అందించి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలకు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ముధోల్ ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, సీనియర్ ఆర్ఎంపి వైద్యులు గంగాధర్ చందనే,సాయిబాబా సిద్ధిక్,సాయినాథ్ షకీల్, గంగాధర్ టోకలి,శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ రాంబాబు



జగిత్యాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) మల్యాల మండలం రామన్నపేట గ్రామం కొడిమెల మండలం తిరుమలపూర్ గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు వరి కొనుగోలు కేంద్రాల యందు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందు వల్ల కొనుగోలు కేంద్రాల యందు నీటి సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తగు సూచనలు చేశారు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మల్యాల సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ మల్యాల సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ స్వామి సంబంధిత సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థుల ప్రతిభ



తిరుపతి జిల్లా,చంద్రగిరి, యాగ్రావారి పాళెం,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): మండలం లోని మోడల్ స్కూల్/కాలేజ్ ఇంటర్ ప్రథమ /ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో 98 %శాతం,ప్రథమ సంవత్సరం లో68% శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరం లో ఎం పి సి గ్రూప్ నందు ప్రథమ స్థానంలో కే. మౌనిక 933,ద్వితీయ స్థానంలో కే. ఫర్వేజ్ 869 మార్కుల తో నిలిచారు. బై పి సి గ్రూప్ నందు ప్రథమ స్థానంలో బి.నాగరత్న 904,ద్వితీయ స్థానంలో B. జాహ్నవి 865 మార్కుల తో నిలిచినారు. సి ఈ సి గ్రూప్ నందు ప్రథమ స్థానంలో కే . ప్రీతి 770,ద్వితీయ స్థానంలో యం. మహ్మద్ ఆయుబ్ 758 మార్కుల తో నిలిచారు. ఎం ఈ సి గ్రూప్ నందు ప్రథమ స్థానంలో ఈ.జాహ్నవి 833 ,ద్వితీయ స్థానంలో యం. మహేష్ 678 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సరం లో ఎం పి సి నందు యం. గోవర్ధన 416 మార్కుల తో ప్రథమ స్థానంలో బి. కుందన 395 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. బై పి సి నందు ప్రథమ స్థానంలో పి. ప్రవళిక 347 మార్కులు,ద్వితీయ స్థానంలో పి. రిష్మిత336 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. సి ఈ సి గ్రూప్ నందు ఏ. రాజేశ్వరి 453 మార్కులతో ప్రథమ స్థానంలో, కే .సునీత 447 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి,బి. టి. శ్రీదేవి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందలు తెలిపారు.

# రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేటలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 01.00గంట వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధ్యాహ్నం 03.30గంటల నుంచి సాయంత్రం 06.00గంటల వరకు కొత్తగూడెం విద్యానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఖమ్మం జిల్లా బీజేపీ మాజీ మైనారిటీ అధ్యక్షులు ఇంటికి విచ్చేసిన తాండ్ర

## ముస్లిం మైనార్టీలకు బిజెపి పెద్ద పేట.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన భాజపా అభ్యర్థి తాండ్ర వినోద రావు

ఖమ్మం ఏప్రిల్ 12( వుదయం ప్రతినిధి):రంజాన్ పర్వదినం సందర్భంగా



ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు స్వయంగా ఖమ్మం జిల్లా మాజీ మైనారిటీ అధ్యక్షులు షైక్ యాకుబ్ పాషా స్థానిక గోపాలపురం లో గల నివాసనికి వెళ్లి వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపటం జరిగింది . ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , శ్యామ్ రాథోడ్ , చావకిరణ్ , పి.వెంకటనారాయణ , గడీల నరేష్ లు మరియు 1 వ పట్టణ పదాధికారులు పాల్గొనటం జరిగింది .

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సన్మానించిన ఎమ్మెల్సీ రాజు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అల్లా దయతో అందరూ సంతోషంగా ఉండాలి...

## : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద.



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు ఎమ్మెల్యే వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. మరొక మారు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నకిరేకల్,,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేణుధర్ రెడ్డి, ఆలంపల్లి నరసింహ, సిరాజ్ ఖాన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మునుగోడు, ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఈద్గాలో రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన మాసంలో ముస్లింలు అనుసరించే కఠిన ఉపవాస దీక్షలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలే టీడీపీకి వెన్నుముక.

- బీసీల సంక్షేమం వైసీపీ బూటకం.
- నిధుల్లేని 56 బీసీ కార్పోరేషన్



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్12(వుదయం ప్రతినిధి): పాకాలమండలం బీసీలే తమ పార్టీకి వెన్నుముక అని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం పాకాల మండల పరిధిలో ఉదయం పదిట్లబైలు గ్రామంలో ఘనంగా జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ బీసీ అంటేనే ఒక భరోసా, బీసీ అంటేనే ఒక బాధ్యత, బీసీ అంటే ఒక భవిష్యత్ అని పేర్కొన్నారు. బీసీలు బలహీన వర్గాలు కాదు..బలమైన వర్గాలని చేసి చూపించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తర్వాత చంద్రబాబు పెద్దఎత్తున బీసీ సోదరులను ప్రోత్సహించారని తెలిపారు.

**10 అంశాలతో బీసీ డిక్లరేషన్.**

టీడీపీ– జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బీసీల అభ్యున్నతికి కోసం 10 అంశాలతో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించారని గుర్తు చేశారు.

డిక్లరేషన్ లో 10 అంశాలు.

1.బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు, 2.పెన్షన్ నెలకు 4000 కి పెంపు, బీసీల కోసం , 3.ప్రత్యేక రక్షణ చట్టం.. సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి బీసీల హక్కులు కాపాడేలా చర్యలు, 4.బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయం, 5.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు గతంలో మాదిరిగా 34 శాతానికి పెంపు, 6.బీసీల ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరణ, 7.చట్టపరంగా కులగణన నిర్వహణ, 8.చంద్రన్న బీమాను పదిలక్షలతో పునరుద్ధరణ, 9.పెళ్ళికానుకలు లక్షకు పెంపు, 10 శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందజేత. విద్యా పథకాలు అన్ని పునరుద్ధరణ. బీసీ భవనాలు కమ్యూనిటీ హాల్లో నిర్మాణాలను ఏడాదిలో పూర్తి. పై 10, అంశాలను బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచారని పులివర్తి సుధారెడ్డి అన్నారు.

**బీసీల సంక్షేమం వైసీపీ బూటకం.**

ఈ వైసీపీ పాలనలో బీసీల సంక్షేమం ఒక బూటకం అని పులివర్తి సుధారెడ్డి విమర్శించారు.

స్థానికసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16వేల మంది బీసీలకు పదవులు దూరం చేశారన్నారు. 75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారని ఆరోపించారు. మత్స్యకార సోదరులను కూడా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నేతలపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి వేధించారన్నారు.

**నిధుల్లేని 56 బీసీ కార్పోరేషన్.**

కాంగ్రెస్ హయాంలో ఫెడరేషన్లు ప్రారంభిస్తే... రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం నిధులు కేటాయించడంతో పాటు ఫెడరేషన్లు, కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిందని పులివర్తి సుధారెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ కేటాయించని తరగతులకు ఆ బడ్జెట్‌లో ప్రత్యేక స్థానమిచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 137 బీసీ కులాలను గుర్తించి ప్రతి కులానికీ చెందిన పేదలకు లబ్ధి కలిగేలా చర్యలు చంద్రబాబు చర్యలు తీసుకున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. అప్పట్లో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లన్నింటినీ రద్దు చేసి మళ్లీ అదే పేర్లతో కొత్తగా 56 బీసీ కార్పొరేషన్లకు 56 మంది ఛైర్మన్లు 672 మంది డైరెక్టర్లు ను నియమించి ఉత్సవ విగ్రహాలు చేశారని మదనపడ్డారు.. 2020 డిసెంబరు 17వ తేదీన వీరి నియామకం జరిగిందని, బీసీ చైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోడానికి కనీసం కుర్చీలు, విధులు నిర్వహించడానికి కార్యాలయాలు లేవని వైసీపీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు. కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రతి లబ్దిదారులకు చేర్చేందుకు నా భర్త పులివర్తి నాని కృషి చేస్తారని పులివర్తి సుధారెడ్డి హామీ ఇచ్చారు. బీసీలు అత్యధికంగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో వారి అభ్యున్నతికి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని ఒక్క అవకాశం ఇస్తే నా భర్త తన నిజాయితీని నిరూపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

# తిరుపతి రూరల్ లో వైసీపీకి షాక్.

- టీడీపీలో కొనసాగుతున్న వలసలు.



తిరుపతి జిల్లా,చంద్రగిరి,ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి): తిరుపతి రూరల్ మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు.. ఆ పార్టీ విధివిధానాలు నచ్చక చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై నమ్మకంతో టీడీపీలోకి క్యూ కడుతున్నారు. శుక్రవారం శ్రీనివాసపురం పంచాయతీ వైస్ సర్పంచ్ జే బి సునీల్ చౌదరి, వార్డ్ మెంబర్ మురళి, ఓటేరు పంచాయతీ వార్డ్ మెంబర్ మధు, రవి, పవన్, లోకేష్, దినేష్ , చంద్ర తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మిమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# టూ టౌన్ పరిధిలో 2.65 లక్షల నగదు సీజ్... సిఐ. క్రాంతి కుమార్.

హైదరాబాద్,ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి): ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తీసికెళ్తున్న రూ. 2.65 లక్షల నగదును సీజ్ చేసిన అనంతపురం టూటౌన్ పోలీసులు మరియు ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం. సీజ్ చేసిన నగదును అనంతపురం అర్బన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగింత.



జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అనంతపురం డి.ఎస్.పి జి.వీరరాఘవరెడ్డి గారి పర్యవేక్షణలో ఈ దినం అనగా శుక్ర వారం టూటౌన్ సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఎస్సై రుసింద్ర బాబు మరియు పోలీసు సిబ్బంది స్థానిక నాయక్ నగర్ రైల్వే గేటు సమీపంలో ఈరోజు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అనంతపురానికి చెందిన రామాంజనేయులు, మారుతి నగర్ అను వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 2.65 లక్షల నగదు తీసుకెళ్తున్నాడు. టూటౌన్ పోలీసులతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం తనిఖీలు చేపట్టి రూ. 2.65 లక్షల నగదు సీజ్ చేసి అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.

# బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏరుకొండ హరి



నల్లగొండ, ఏప్రిల్ 12, (వుదయం ప్రతినిధి):బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ పట్టణానికి చెందిన ఏరుకొండ హరి నియమితులయ్యారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ నియామక పత్రం జారీ చేశారు. ఏరుకొండ హరి బిజెపిలో వివిధ హెూదాల్లో పనిచేసి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ ఓబీసీల హక్కుల సాధన కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. ఓబీసీలను సంఘటితం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి , ఓబీసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 12( వుదయం ప్రతినిధి) ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోని భక్తి భావనతో మెలగాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శుక్రవారం సత్య సాయి కాలనీలో కాంగ్రెస్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్ స్వగృహంలో సత్యనారాయణ స్వామి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ను అరుణ మనోహర్ ప్రసాద్ గౌడ్ దంపతులు శాలువ జ్ఞాపిక తో సత్కరించి స్వామి వారి ప్రసాదం ను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్స లర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సలీమ్, సుధాకర్ గౌడ్, సునీల్ గౌడ్, రాంరెడ్డి, మాజీ మార్కెట్ చేర్మెన్ సరాఫ్ నాగరాజు, బండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీకి పేట వైస్ ఛైర్మన్ రాజీనామా



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 12( వుదయం ప్రతినిధి) నారాయణపేట మున్సిపల్ వైస్ చేర్మెన్ హరి నారాయణ్ బట్టడ్ శుక్రవారం బిఆర్ యస్ పార్టికి రాజీనామా చేశారు. తన రాజీ నామ లేఖను బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ కు సమర్పించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతు బిఆర్ యస్ నాయకులు పాలకులు అధికారులు తన వార్డుతోపాటు పట్టణం లో సంబందించిన పలువార్డుల్లో అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చూపుతూ కక్ష సాధింపుతో పక్షపాత ధోరణి చూపుతున్నారని అన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజానికి నిరంతరం సేవలు అందింస్తానని అన్నారు.

# రైస్ మిల్లులను సందర్శించిన అదనపు కలెక్టర్ రాంబాబు



జగిత్యాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) కొడిమ్యాల మండలం చెప్పాల గ్రామం నమిలి గుండ గ్రామంలో గల లక్ష్మీ సరస్వతి ఇండస్ట్రీస్ దత్త సాయి ఇండస్ట్రీస్ లను అదనపు కలెక్టర్ పి రాంబాబు శుక్రవారం సందర్శించారు రైస్ మిల్లర్లను ప్రభుత్వం కు చెల్లించవలసిన ఖరీఫ్ సీజన్ 2023 – 24 కు సంబంధించిన సిఎంఆర్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు రబి సీజన్ 2023 – 24 యాసంగికి సంబంధించిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన వరి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని ట్రక్ సీట్లను ఆన్లైన్ యందు నమోదు చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మల్యాల సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ మల్యాల సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ స్వామి సంబంధిత మిల్లర్ల యాజమానులు తదితరులు పాల్గొన్నారు

# కరువు కోరల్లో కృష్ణా జలాలు వృధా...



మర్రిగూడ, ఏప్రిల్ 12, (వుదయం ప్రతినిధి):అసలే ఎండాకాలం ఆపై అలుముకుంటున్న కరువు ఛాయలు..జలాశయాల్లో నీరు అడుగంటుతున్న తరుణంలో తాగడానికి గుక్కెడు నీరు కూడా దొరకకుండా పోతున్న ఈ రోజుల్లో అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా కృష్ణా జలాలు వృదాగా పోతున్నాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని రాంరెడ్డి పల్లిలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న కృష్ణా జలాల పైపు లైను లీకవుతూ నీరు వృధాగా పోతుంది. సాధ్యమైనంత త్వరగా అధికారులు స్పందించి మరమత్తులు చేపట్టి నీటి వృధాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖురాన్ కంఠస్థం చేసిన ముగ్గురిని ఘనంగా సన్మానించిన మత పెద్దలు



జన్నారం,ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన ముగ్గురు ముస్లిం యువకులను మత పెద్దలు ఘనంగా సన్మానించారు.జన్నారం మండల కేంద్రానికి చెందిన నిసార్ అహ్మద్ ముగ్గురు కుమారులు అబ్దుల్ రజాక్,షోయబ్,ఉవేస్ లు కురాన్ కంఠస్థం చేసినందుకు గాను శుక్రవారం రోజున మధ్యాహ్నం స్థానిక మహమ్మదీయ మసీదులో మత పెద్దలు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు ఖురాన్ కంఠస్థం చేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శమీమ్, ఖుర్షిడ్, మక్సుద్,సల్మాన్,ఇక్బాల్,అలీం,హాజీ తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



యాదాద్రి భువనగిరి / గుండాల,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): గుండాల మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ పశువులకు తప్పనిసరిగా టీకాలు ఇప్పించుకోవాలని రైతులను కోరారు. సుమారుగా 320 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో సుద్దాల పశు వైద్యాధికారి డాక్టర్ యాకూబ్ వి ఏ ప్రవీణ్ గోపాలమిత్రలు గోవింద్ నరేశ్ శ్రీను కృష్ణ శేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# వీర హనుమాన్ విజయాత్ర కరపత్ర ఆవిష్కరణ...



కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) హనుమాన్ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడే శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర ఈ సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీ శనివారం రోజున విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కురుట్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గజం రాజు జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం కొత్త సురేష్ చెట్పల్లి శంకర్ చిట్యాల శివ నాగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు బజరంగ్దళ్ జిల్లా కమిటీ సభ్యులు ఏబీవీపీ వివిధ క్షేత్రాల హిందూ యువకులు తదితరులు పాల్గొన్నారు

# యాత్రికులకు 'ఉలా' ప్రత్యేక రైలు - 12 రోజుల పాటు ప్రయాణం

- అందుబాటులో స్లీపర్, థర్డ్ ఏసీ టికెట్లు

ప్రముఖ పుణ్యక్షేత్రాల మీదుగా ప్రయాణం

హైదరాబాద్,ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి): భారతీయ రైల్వేలో భారత్ గౌరవ్ పథకంలో భాగంగా సేవలందించే ప్రైవేట్ రైలు సౌత్ స్టార్ రైలులో ఉలా తమ తదుపరి పర్యటనను ప్రకటించింది. మే 18 నుంచి 29వ తేదీ వరకు అనగా పన్నెండు రోజులు ఈ యాత్ర ఉంటుంది. ఈ రైలు ప్రయాగ్ రాజ్, వారణాసి, గయ, అయోధ్య మీదుగా హరిద్వార్, ఢిల్లీ, మథుర, ఆగ్రాకు చేరుకుంటుంది. భారతదేశంలోని పురాతన సంప్రదాయాలు, దైవత్వంతో నిండిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని సందర్శించడానికి ఇది ఒక అవకాశాన్ని ఇస్తుంది. ఈ ప్రయాణం యాత్రికులకు గొప్ప అనుభూతిని అందిస్తుంది. ఈ ప్రత్యేక రైలు కోయంబత్తూరులో బయలుదేరి గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, విజయవాడ, వరంగల్ స్టేషన్లలో ప్రయాణిస్తుంది. ఆయా ప్రాంతాలలో ఉన్న వాళ్లు ప్రయాణం చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఈ సందర్భంగా ప్రత్యేక రైలు ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ మాట్లాడుతూ ఈ రైలులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. ఈ రైలులో పీఏ సిస్టమ్స్, సీసీటీవీ కెమెరాలు, కోచ్ సెక్యూరిటీ, టూర్ మేనేజర్‌లు, ట్రావెల్ ఇన్సూరెన్స్, వసతి, సందర్శన, మూడు పూటలా దక్షిణ భారతదేశ భోజనం కలదన్నారు. ఇంకా వివిధ రకాల సౌకర్యాలు కూడా ఉన్నాయన్నారు. యాత్రికులు ఎల్టీసీ, ఎల్ఎఫ్సీ సౌకర్యాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. స్లీపర్ (బడ్జెట్) రూ. 25,200, స్లీపర్ (ఎకానమీ) రూ. 30,500, థర్డ్ ఏసీ (కంఫర్ట్) రూ. 37,300, థర్డ్ ఏసీ (డీలక్స్) రూ. 48,300 ధరలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంక్వైరీ, బుకింగ్‌ల కోసం 74167 18800/ 80152 28115 నెంబర్లలో సంప్రదించగలరని తెలిపారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి www.traintour.in సందర్శించాలన్నారు.

# హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్..

- నాలుగు నెలల్లోనే విఫలమైన పాలన
- గ్యారంటీలు గాలికి
- కాంగ్రెస్ ను తిరస్కరిస్తున్న ప్రజలు
- మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డి విజయం ఖాయం




కొండపాక/వుదయం: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో విఫలమైందని ప్రముఖ న్యాయవాది నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు.కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని ఉమ్మడి కొండపాక మండల జర్నలిస్టుల సంఘ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో కొట్టాల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ బలం తెలంగాణ గళం ను పార్లమెంటులో బలంగా వినిపించాలంటే వెంకట్రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసత్యపు హామీలతో గద్దెనెక్కిందనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీలను హామీలను అమలు చేయడం లేదని అన్నారు.మోసపూరిత హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లు వేయించుకొని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ,పెన్షన్లు,మహిళా భరోసా కింద మహిళలకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందన్నారు.ఆడబిడ్డల పెండ్లిలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లి చేసుకున్న ఆడబిడ్డల కుటుంబాలను, కౌలు రైతుకు పెట్టుబడి సాయం కింద 12000 రూపాయలు ఇస్తామని కౌలు రైతులను, నిరుద్యోగ భృతి కింద చదువుకున్న నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి ఇవ్వకుండా చదువుకున్న యువతీ యువకులను, వానాకాలం పంటలకు 500 బోనస్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు.ఈసారి వడ్లను క్వింటాలుకు 2660 రూపాయలు చెల్లించి ఎకరానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు.రైతులకు కాలేశ్వరం కొండ పోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ లాంటి ఎన్నో రకాల ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండు టెండల్లో సైతం ప్రతి మడికి సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ గారిదినీ అన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత కరెంటు, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ పంటలను కొనుగోలు చేయడం నాణ్యమైన విత్తనాలను ఎరువులను సకాలంలో సరఫరా చేయడం లాంటి ఎన్నో రకాల ప్రోత్సహకాలను రైతులకు అందించి రైతును రాజుగా మార్చేందుకు గొప్ప ప్రయత్నం బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ పాలనలోనే జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికలు లేకుండా అమలు చేస్తున్న విధానాలతో తెలంగాణ రాష్ట్రంలో కరువు తాండవిస్తుందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయలేకపోవడంతో రైతుల కరెంటు మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. టిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ సభ్యుడు వెంకట్రాం రెడ్డి కలెక్టర్ గా ఎన్నో సేవలు అందించిన మెదక్ జిల్లాలో రంగనాయక సాగర్, కొండపోచమ్మ, మల్లన్న సాగర్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల ఏర్పాటు కోసం కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం కొండపాక మండల అధ్యక్షుడు జీర్ర రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షుడు,చెంది మల్లికార్జున్ ముదిరాజ్,యువజన సంఘం మండల అధ్యక్షుడు సున్నం భాస్కర్ ముదిరాజ్,చింతల భాస్కర్ ముదిరాజ్,శిన్నెల్లి ఆంజనేయులు ముదిరాజ్,చింతల యాదగిరి ముదిరాజ్,స్వామి,నాగరాజు,చందు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో విద్యార్థుల తగ్గుదలకు కారణం ఏమిటి.

**ఉపాధ్యాయుల పనితీరు వల్లనేనా.**
**ఉపాధ్యాయుల పనితీరు మార్చే అధికారులు లేరా.**
**విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన.**




ఖానాపురం ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి ): మండలంలోని బుధరావుపేట గ్రామ శివారులోని ఆదర్శ పాఠశాలల్లోని గతంలో సుమారుగా 600 మంది విద్యార్థులు ఉండేవారని ప్రస్తుతం సుమారుగా 200 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారంటే ఉపాధ్యాయుల పనితీరు వలనేనా ఉపాధ్యాయుల పనితీరు మార్చే అధికారులు జిల్లాలో లేరా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 2013 నుండి 2021వరకు మోడల్ స్కూల్ లో సుమారుగా 500 వందల నుండి 600 వందల మంది విద్యార్థులు ఉండేవారని విద్యార్థుల అడ్మిషన్ కొరకు గతంలో ఎంత తిరిగినా సీటు దొరికే పరిస్థితి ఉండేది కాదని తెలుపుతూ ప్రస్తుతం మోడల్ స్కూల్ సంఖ్య చూస్తే సుమారు 200 లోపే విద్యార్థులు ఉన్నారని తెలుపుతూ, ప్రస్తుత పరిస్థితులలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అడ్మిషన్ ఇస్తామని పిలిచిన వచ్చే పరిస్థితిలో విద్యార్థులు లేరంటే మోడల్ స్కూల్లో అసలు ఏం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు బాగాలేకనే విద్యార్థులు మోడల్ స్కూల్ కి వెళ్లాలంటేనే విద్యార్థులలో విద్యార్థుల తల్లిదండ్రులలో భయాందోళన నెలకొన్నట్టు విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు బవ్వటంగానె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు కలగజేసుకొని తక్షణమే మోడల్ స్కూల్లోని ఉపాధ్యాయుల సమన్వయ లోపన్ని సరిదిద్ది విద్యార్థులకు విద్యాబోధన సరిగా చేయని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని తక్షణమే మోడల్ స్కూల్లో సరియైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులు అధిక సంఖ్యలో మోడల్ స్కూల్లో అడ్మిషన్ అయ్యేవిధంగా ఉన్నతాధికారులు విద్యార్థి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖ అధికారులను ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# మోడీ పాలనలో దేశ ప్రగతి పరువులు...

## మోడీ గ్యారెంటే అంటే గ్యారెంటీగా పూర్తవుతుందన్న గ్యారెంటీ

జగిత్యాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) శక్తి వందన్ అభ్యన్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం ధర్మారం పొలాస హనుమాజీపేట గ్రామాలలో స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలను గురించి వివరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి అనంతరం డాక్టర్ బోగస్ శ్రావణి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా నిర్విరామ కృషి అంకితభావం పట్టుదల కారణంగా దేశం వికసిత్ భారత్ దిశగా గొప్ప ముందడుగు వేసిందని గత పదిలలో భారతదేశం నమ్మశక్యం కాని రీతిలో అసాధారణ అభివృద్ధి సాధించిందన్నారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ కిసాన్ సమ్మాన్ యోజన ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా అనేకమంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారన్నారు స్వీట్ వెండర్స్ లోన్స్ ముద్ర లోన్స్ పీఎంఈజీపి వంటి లోన్స్ ద్వారా లబ్ధి పొందుతున్నారని అదేవిధంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి ధర్మపురి అరవింద్ నీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండలం బిజెపి అధ్యక్షులు నలవాల



తిరుపతి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగన్న జిల్లా కోశాధికారి సుంకట దశరథరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్ జిల్లా అధికార ప్రతినిధి కూర్మ రమేష్ రూరల్ ప్రధాన కార్యదర్శి గోస్కుల గంగాధర్ రూరల్ మండల కోశాధికారి గోసంగరి నాగరాజు బూత్ అధ్యక్షులు మండల పదాధికారులు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో దక్కిన గౌరవానికి నాయకులకు అభినందనల వెల్లువ





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీలో మహాదేవపూర్ మండలంలోని నాయకులకు దక్కిన అరుదైన గౌరవానికి అభిమానంతో సన్మానాలు సత్కారాల కార్యక్రమాలు చేపడుతున్నారు మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ కు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో మైనార్టీ సెల్ ఎన్నికల అబ్జర్వర్ గా కాంగ్రెస్ పార్టీలో అరుదైన గౌరవం దక్కింది మరోవైపు మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్ రావుకు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో కోఆర్డినేటర్ గా కాంగ్రెస్ పార్టీలో గౌరవం లభించింది మహాదేవపూర్ మండలానికి చెందిన నాయకుల సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తపరుస్తూ పార్టీలో గౌరవంతో ఎన్నికలలో అదనపు పదవి బాధ్యతలు చేపట్టిన నాయకులకు సాల్వలతో సన్మానాలు సత్కారాలు చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలుపుతున్నారు దానిలో భాగంగా పార్లమెంటు ఎన్నికల్లో అదనపు బాధ్యతలు చేపట్టిన మతిన్ ఖాన్ కు ఎర్రవెల్లి విలాస్ రావుకు మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వరప్రసాద్ తన నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు మరోవైపు ముస్లిం మైనార్టీ నాయకులు సాల్వలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలోని నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సమూచిత స్థానం కల్పించే విధంగా కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబుకు శ్రీ పద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ,ఎంపీపీ రాణి భాయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్షాద్, షాహిన్ ఖాన్, రామారావు, గుడాల శీను, ఆకుతోట సుధాకర్, గయాజ్ ఖాన్, వరప్రసాద్, రామ్మోహన్ రావు,మైనారిటీ యువకులు సమీర్, అఫ్రోజ్, సల్మాన్, ముఖిద్ ఖాన్, ఫైసల్. నాసిర్, సైఫ్ పాల్గొన్నారు.

# స్వార్థ, అవకాశవాదులను, ఓడించండి ప్రజా ఉద్యమ నాయకుడు జాహంగీర్ ను గెలిపించండి

## - గుండు వెంకటనర్సు సీపీఎం పార్టీ మండల కార్యదర్శి



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): మోత్కూరు మండలం ముశిపట్ల సీపీఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం పాటి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... ఈ నియోజకవర్గం నుండి వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులుగా గెలుపొందారు కానీ, వారి స్వార్థ ప్రయోజనాలకు రాజకీయాలను అడ్డు పెట్టుకుంటున్నారు తప్ప, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. డబ్బులతో గెలవాలనే వారి ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, గత ముప్పై సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజలు ఎదుర్కొంటున్న, రైతు, కార్మికుల, సాగునీటి సమస్యలు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, లాంటి అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని, కలుషితమైన మూసీ నీరు ప్రక్షాళన కోసం నెల రోజులు సీపీఎం పార్టీ అధ్వర్యంలో, పాదయాత్ర చేసిన చరిత్ర, కామ్రేడ్ ఎండీ జాహంగీర్ ఉందని అన్నారు. నియోజకవర్గం పై పూర్తి అవగాహన కలిగిన ప్రజా నాయకునిగా సీపీఎం పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడని, ప్రజలు ఆదరించి ఆశీర్వదించి, సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పైళ్ల రామ్ రెడ్డి, సభిత, పాటి శ్రీనివాస రెడ్డి, సరిత, దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరవింద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...

**బూత్ అధ్యక్షులకు దిశా నిర్దేశం...**
**జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు**
**కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్**
**రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్**





కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడల పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అరవింద్ ని కాబోయే కేంద్రమంత్రిగా చూసే కళ మన ముందున్నదని బూత్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ విట్యాల నవీన్ పిండం గణేష్ ఇందూరి తిరుమల వాసు చిరుమళ్ళ ధనుంజయ్ జక్కుల జగదీశ్వర్ ఎర్ర రాజేందర్ ముల్క ఆంజనేయులు ఒల్లోజి గణేష్ సాగిడే మహేష్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కళాల సాయిచంద్ ఎల్లాల నారాయణ తోట రాజేశం ఓం ప్రకాష్ మ్యాకల గణేష్ ఏంఏస్ అట్మల్ తులసి కృష్ణ పత్తి సురేష్ దుర్గాప్రసాద్ దామస్రావన్ సంపుటి మల్లేష్ రాచకొండ సత్తయ్య చాంద్బాషా రుద్ర ప్రకాష్ అందూర్తి రమేష్ చిరంజీవి గేల్లి నరేందర్ తీపిరి వంశీ ఎంబేరి ఆనంద్ సిహెచ్ రాజేందర్ ముల్క మణిరాజ్ వాసం లోకేష్ వి మహేందర్ జి నాగేందర్ జి రంజిత్ తైదల ప్రశాంత్ డి సంతోష్ సిహెచ్ సాగర్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణంలో బిజెపి పార్టీ బిసి,ఎస్సి సెల్ అధ్యక్షులు వీరమల్ల రాజయ్య(పాల రాజు), బంగారు ప్రసాద్,రెల్లి కులస్తులు,పాడి రైతులు,పాడి రైతు సంఘం నాయకులు (200) రెండు వందల మంది చెన్నూర్ ఎంఎల్ఏ డా: వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వారికి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నంటీ రఘునాథ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య,జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఎర్ర%శీ% సాగర్ రెడ్డి,,యూత్ పట్టణ అధ్యక్షులు మోకనపల్లి రామకృష్ణ,సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్,మహిళ నాయకురాలు దీపా,సుమలత,కమల తదితరులుపాల్గొన్నారు.

కొసమెరుపు ఏంటంటే రామకృష్ణాపూర్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ లాడెన్ మాట్లాడుతూ పాత క్యాడర్ను ఎవరు పట్టించుకునే పాపనా పోలేదని చెరికల పట్ల నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో హెూదా లేని నాయకుల పరిస్థితి రేవు దాటేదాకా ఓడ మల్లన్న రేవు దాటినాక బోడ మల్లన్న అన్నట్టు ఉందని, కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని నమ్మిన వారికి విగనామం పెడుతున్నారని వాపోయాడు. చేరికల సమయంలో కనీసం ప్రోటోకాల్ పాటించాలని తెలియకపోవడం బాధాకరమని అన్నాడు. లాడెన్ ను సీనియర్ నాయకుడు రఘునాథరెడ్డి సముదాయించి అక్కడినుండి పంపించినారు.

# నేడు మూడు మండలాల్లో విద్యుత్ అంతరాయం: ఏడీఈ ప్రభాకర్ రావు

జన్నారం,ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి) నేడు మూడు మండలాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని లక్షెట్టిపేట్ విద్యుత్ శాఖ ఏడిఈ ఎం.ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 33 కెవి లైన్ లలో మరమ్మత్తుల సందర్భంగా లక్షెట్టిపేట్,దండేపల్లి,జన్నారం మండలాల్లో శనివారం రోజున ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని పేర్కొన్నారు.

# గ్రామశాఖ అధ్వర్యంలో పార్లమెంటరీ బూత్ స్థాయి సమావేశం



బయ్యారం ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): బయ్యారం మండలం లోని ఇర్సులాపురం గ్రామపంచాయితీలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేస నిరంజన్ యాదవ్ అధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం బూత్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సొసైటీ ఛైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూతులెవల్లో అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ కన్న ఎక్కువ మెజార్టీ ఓట్లు రావాలని పార్టీ కార్యకర్తలు అందరూ సమిష్టితో పని చేసి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఇర్సులాపురం ఎంపీటీసి ఏనుగుల అన్నపూర్ణ రాకేష్ మండల నాయకులు బత్తిని రామ్మూర్తి మాజీ వైస్ ఎంపీపీ చాపల శ్రీను మండల కో ఆప్షన్ నెంబర్ బాబా మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్ మల్లిపెద్ది సుదర్శన్ మధుకర్ రాజు మాజీ సర్పంచ్ సూర్ణపాక శేఖర్ బాబు చెరుకుపల్లి నరసయ్య గ్రామ కమిటీ సభ్యులు కొమిరే సంపత్ పగిడిపల్లి కృష్ణ షేక్ ముజీప్ కల్తీ రవి స్వర్గం వెంకటేశ్వర్లు లకావత్ బిచ్చ
కొట్టెం కనకదుర్గ చెన్నూరు ఉపేంద్ర యూత్ నాయకులు బయ్య లింగయ్య నూకల సంపత్ జక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ అధ్యక్ష విజయ సంకల్ప సభ ను విజయవంతం చేయాలి.

**నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు.**
**పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ.**



నర్సంపేట ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఆధ్వర్యంలో రేపు జరగబోయే పోలింగ్ బూత్ విజయ సంకల్ప సభ విజయవంతం చేయగలరని నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం రాంబాబు అన్నారు అధ్యక్షులు మాట్లాడుతూ బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయగలరని రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ గెలుపులో భాగస్వామ్యం కావాలని ప్రతి బూత్ నుండి అత్యధిక ఓట్లు పడేవిధంగా కార్యచరణ జరపాలని అన్నారు. నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు దశాదిశా నిర్దేశించడం జరిగింది కావున ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిజెపి ఇన్చార్జ్ గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, గూడూరు సందీప్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్విరాజ్ ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), పొదిళ్ల రామచందర్, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజన్ సింగ్, మల్లాజీ నరేందర్, మధ్యల శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, కందగట్ల నాగరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్, చేనునరేష్, యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి కుసుమ భవాని శంకర్, ఉపాధ్యక్షులు కోమండ్ల సప్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ఆవు మృతి



ముధోల్, ఏప్రిల్12 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా తానూరు మండలం బెల్ తరోడ గ్రామ శివారులో శుక్రవారం రోజున గాగ్లేకర్ బాబు అనే రైతుకు చెందిన ఆవు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఆవుబలైందని బాధిత రైతు వాపోయాడు. ఆవు ఖరీదు సుమారు రూ. 60000 ఉంటుందని తెలిపాడు. విద్యుత్ స్తంభంపై నున్న జంపర్ వైర్ సపోర్ట్ వైర్ కు తగలడంతో ఆవు మృతి చెందినట్లు విద్యుత్ శాఖ అధికారులు గుర్తించారు. విద్యుత్ లైన్మెన్ దశరథ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవాలు బలవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఆవు మృతి చెందడంతో రైతు కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ పై ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

# న్యూ పల్సర్ బైక్ ను ప్రారంభించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్.





లక్షెట్టిపేట్ ఏప్రిల్ 11 : (వుదయం విలేకరి): పట్టణంలోని స్థానిక కళాంజలి బజాజ్ షోరూంలో శుక్రవారం బజాజ్ న్యూ పల్సర్ బైక్ ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, కొత్తూరు మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్ తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ... న్యూ పల్సర్ బైక్ అనేక హంగులతో, నూతన ఫీచర్స్ తో బజాజ్ కంపెనీ పేరును మరింతగా పెంచుతుందని ధీమా వ్యక్తం చేశారు. కస్టమర్స్ కు మరింతగా నాణ్యమైన సేవలు అందించి అభిమానాన్ని పొందాలని యాజమాన్యంకు సూచించారు. అంతకుముందు కంపెనీ మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ...నూతనంగా వచ్చిన పల్సర్ బైక్ లో యూ ఎస్ బీ ఛార్జింగ్, న్యూ గ్రాఫిక్స్, రివర్స్ ఎల్ సీ డీ కాన్సోల్, బ్లూ టూత్ కనెక్షన్ లాంటివే కాకుండా అన్ని రకాలుగా అప్డేట్ వెర్షన్ తో మార్కెట్ లోకి విడుదల అయ్యిందని వివరించారు. కస్టమర్స్ కు నాణ్యమైన సేవలు అందించే క్రమంలో ఎక్కడ రాజీపడేది లేదన్నారు. అంతేకాకుండా అర్హులైన పేద, మధ్య తరగతి వర్గాల కోసం బైక్ కొనుగోలుకు ఫైనాన్స్ సదుపాయం కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువతకు అమితంగా నచ్చే పల్సర్ 150 సీ సీ నూతన హంగులతో మార్కెట్లోకి వచ్చిందని వినియోగదారులు ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ తో పాటు ఇతర అతిధులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, పాత్రికేయులు షాహిద్,నంది తిరుపతి, చిర్ర రవి, జావీద్, కిరణ్ కుమార్, నరేష్ గౌడ్, కళాంజలి బజాజ్ షోరూం సిబ్బంది అంజలి, మల్లేష్ మహేశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యదర్శిగా టేల భూమయ్య నియామకం.



కరీంనగర్ ఏప్రిల్12(వుదయం ప్రతినిధి):నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ టేల భూమయ్యను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ గ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, డీసీసీ అధ్యక్షులు, మనకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి టేల భూమయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో అలయన్స్ సేవలు అభినందనీయం...

**అలై బాలచంద్రన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్.**





కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సినారె కళాభవన్లో అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అంటే శుక్రవారం నిర్వహించారు జిల్లా గవర్నర్ గా అలై కటుకం సురేందర్ జిల్లా ఉప గవర్నర్ గా అలై కైలాస నాగేశ్వర్ రావు జిల్లా క్యాబినెట్ సెక్రటరీగా పాటి ధరందీప్ క్యాబినెట్ ట్రెజరర్ గా వెల్లాల ఎల్లారెడ్డి జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్గా అలై కటుకం రాజశేఖర్ లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి బాలచంద్రన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ విచ్చేసి మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా కోరుట్ల సేవలు సామాజిక రంగంలో అభినందనీయమని పర్మినెంట్ ప్రాజెక్టులు స్వర్గ రథం వైకుంఠ రథం బాడీ ఫ్రీజర్ లలో కోరుట్ల సామాజిక సేవలో ముందు ఉండడం ప్రశంసనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలైడి బాల గంగాధర్ శాస్త్రి ఇంటర్నేషనల్ అడ్వైజర్ అలై కటుకం రాజేంద్రప్రసాద్ పూర్వ ఇంటర్నేషనల్ అధ్యక్షులు అలై వీఎం రావు ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై బొజ్జ మధుసూదన్ జగిత్యాల జిల్లాలోని అన్ని క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు

# హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన డి. ఎస్. పి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 12( వుదయం ప్రతినిధి)
సింగారం చౌరస్తాలోని హెలిపాడ్ స్థలాన్ని, మినీ స్టేడియం గ్రౌండ్ని నారాయణపేట డిఎస్పి లింగయ్య శుక్రవారం పరిశీలించారు. 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా పర్యటన సందర్భంగా సింగారం చౌరస్తా శివారులో ఎలిప్యాడ్, మిని స్టేడియం గ్రౌండ్ లో పబ్లిక్ మీటింగ్, నారాయణపేట శివారులో పార్కింగ్ స్థలాలను , బందోబస్తు ఏర్పాట్లు, బారికెట్స్ నిర్వహణ, ట్రాఫిక్ డైవర్షన్ వాటిని డీఎస్పీ ఎన్ లింగయ్య పరిశీలించారు. పోలీసు అధికారులు సీఐ శివశంకర్ ఎస్ఐ వెంకటేశ్వర్లలకు భద్రతాపరమైన సూచనలు, సలహాలు

# పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ కృష్ణ ను ఆశీర్వదించండి

## –ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



బెల్లంపల్లి, ఏప్రిల్12 (వుదయం ప్రతినిధి)చదువుకున్న యువకుడు తెలంగాణ ప్రాంతానికి ఎనలేని సేవలుచేసిన వెంకట స్వామి( కాక) మనవడు గడ్డం వంశీ కృష్ణ ను గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిదంగా కాంగ్రెస్ పార్టీ ని ఆదరించారో అదే విదంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనీ పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో పేదల ఎకౌంట్లో లక్ష రూపాయల వేస్తామని ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ వేయలేదని అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.

ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా

**ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

తనను ఎంపీగా గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి లోని కన్నాల ఆర్పీ గార్డెన్లో బెల్లంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన..కేసీఆర్ గత పదేళ్లుగా నిరుద్యోగుల బలిదాలపై పరిపాలన చేశారని, పెద్దపల్లి పార్లమెంట్ ను పట్టించుకోలేదని విమర్శించారు. పెన్షన్ స్కీం తీసుకొచ్చిందే కాంగ్రెస్సేనని కార్మికుల కోసంకాకా ఎంతో చేశారని చెప్పారు. తనను పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు చిన్నకొడుకుగా ఆశీర్వదించాలని కోరారు. పెద్దపల్లి ఎంపీగా గెలిపిస్తే.. నిరుద్యోగులకు ప్రభుత్వ సంస్థలు తీసుకొస్తానని చెప్పారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటానన్నారు. సింగరేణి కార్మికులకు అండగా ఉండేది కాంగ్రెస్సేనని తెలిపారు. సంక్షేమం దిశగా కాంగ్రెస్ ముందుకెళ్తుందన్నారు. బీఆర్ఎస్.. బీజేపీకి ఓటు అడిగే హక్కులేదన్నారు. గత సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ తో కలిసి రావాలని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్, మక్కాన్ సింగ్, మాజీ ఎమ్మెల్యే ఓదెలు, అడ్వొకేట్లు కెవి ప్రతాప్, చిప్ప మనోహర్, మున్సిపల్ చైర్మన్ జక్కుల స్వేతా, మాజీ చైర్మన్ మునిమంద స్వరూప, సూరిబాబు, టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, నాయకులు వెంకట్రావు, జనక్ ప్రసాద్, నాతరి స్వామి, మునిమంద రమేష్, జక్కుల శ్రీధర్, దావా రమేష్, కాక సేవ సమితి అధ్యక్షులు తాళ్లపల్లి శంకర్, పలు మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ మంద అనిత, జైన సాంబయ్య, పఠాన్, 10 వార్డు మహిళ నాయకులు అనిత, తదితరులు పాల్గొన్నారు.

# శివ సాయి కన్వెన్షన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12,(వుదయం ప్రతినిధి ),బోయిన్ పల్లి డైరీ ఫామ్ రూట్ లో శ్రీనివాస్ రెడ్డి, మనోహర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన శివ సాయి బాంకెట్ హాల్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఇలాంటి బాంకెట్ హాల్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, సత్తిరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్...

కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజిరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు శుక్రవారం ఆమె నివాసంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి లతోపాటు బీఆర్ఎస్ యూత్ పట్టణ ఉపాధ్యక్షులు బలిజ శివప్రసాద్ ఎంఐఎం పార్టీ మాజీ కౌన్సిలర్ చిట్యాల భూమయ్య బిఆర్ఎస్ నాయకులు గోరువంతుల సత్తయ్య ఉయ్యాల శోభన్ కంబ ఆనంద్ బుల్లె పురుషోత్తం మైస రాజేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పొందారన్నారు రాబోయే కాలంలో వార్డులో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం తాను కృషి చేస్తానన్నారు తనపై నమ్మకంతో పార్టీలో చేర్చుకున్న జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కౌన్సిలర్లు మోర్తాడు లక్ష్మీనారాయణ గుండోజి శ్రీనివాస్ సింగిల్విండో చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి నాయకుడు పుప్పాల ప్రభాకర్ దాసరి రాజశేఖర్ (టీవీ) పసుల కృష్ణ ప్రసాద్ బన్న రాజేష్ కొంతం నవీన్ లక్ష్మణ్





మాజీ కౌన్సిలర్ ప్రోగ్రాబి దామ కొండయ్య చిట్యాల సందీప్ వార్డులోని పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# ఇకనైనా ఇంకుడు గుంటల పై దృష్టి సారించండి

వేసవి వస్తేనే గుర్తుకు రావడం దుర్మార్గం
మున్సిపల్ అధికారులను హెచ్చరించిన "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ "
సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

హైదరాబాద్ ఏప్రిల్ 12 () చట్టాలు, నిబంధనలు ఎన్ని ఉన్నా అధికారుల ఉదాసీనత కారణంగా ఇంకుడుగుంటల నిర్మాణం అటకెక్కుతూనే ఉందని, దాని ఫలితమే వేసవిలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అసంతృప్తి వ్యక్తం చేసింది. పక్క రాష్ట్రం బెంగుళూరులో నీటికట కట తో పాటు రాష్ట్రంలో నీటికరువు కోరలు చాస్తున్న నేపథ్యం లో మున్సిపల్ శాఖ ఇప్పుడు భవనాల్లో ఇంకుడు గుంటల సమాచారం సేకరించే పనికి శ్రీకారం చుట్టడం అధికారుల ఉదాసీనతను చూపుతుందన్నారు. చట్టాలున్నా అధికారులు పట్టించుకోపోవడం వల్లే ఇవాళ ఈ నీటి ఎద్దడి పరిస్థితి తలెత్తిందని కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, జాతీయ సలహాదారు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి శుక్రవారం విలేకరులతో ఆవేదన వ్యక్తం చేసారు. మరోపక్క భవన నిర్మాణదారులు కూడా ఇంకుడుగుంటలు నిర్మాణం చెయ్యాలన్న విచక్షణ మారుస్తున్నారన్నారు. తక్షణమే ఇంకుడు గుంటలు నిర్మాణం చేయని వారిపై నోటీసులతో సరిపెట్టకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ చర్యలు మరొకరు తప్పుచేయకుండా చేస్తుందన్నారు. అన్నిటికంటే భవనాలకు అనుమతి ఇచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై కొప్పుల అసత్య ఆరోపణలు తగవు

-ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే వ్యక్తి విప్ అడ్లూరి
-ప్రజల మద్దతుతో విప్ గా అడ్లూరి
లక్ష్మణ్ గెలిచారు
-కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు
-గెలిచిన 100 రోజుల్లో ఎటువంటి అభివృద్ధి చేశామో చెప్పడానికి మేము సిద్దంగా ఉన్నాం
-సవాల్ విసిరిన కాంగ్రెస్ శ్రేణులు



ధర్మపురి ఏప్రిల్ 12(వుదయం విలేకరి):ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే వ్యక్తి,ప్రజల మద్దతుతో విప్ గా అడ్లూరి
లక్ష్మణ్ గెలిచారని,కాంగ్రెస్ ప్రభుత్వం పై కొప్పుల అసత్య ఆరోపణలను చేస్తున్నారని,
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని,గెలిచిన 100 రోజుల్లో ఎటు వంటి అభివృద్ధి చేశామో చెప్పడానికి మేము సిద్దంగా ఉన్నాం అని కాంగ్రెస్ శ్రేణులు సవాల్ విసిరారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యే నివాసం వద్ద మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశా న్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగ లక్ష్మి మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్ పెట్టి అసత్య ప్రచారం చేయడం సరికాదని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎవ్వరూ ఆత్మహత్య చేసుకొనట్టు ఈ ప్రభుత్వంలోనే రైతులు ఆత్మహ త్యలు చేసుకుంటున్నట్టు ప్రచారం చేయడం జరుగుతుందని,రైతుల పైన ఎన్నడూ లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు చూపిస్తున్నారో కొప్పుల ఈశ్వర్ తెలపాలని ఎద్దేవాచేశారు.2014 నుండి 2023 వరకు రాష్ట్రంలో 8 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని,రైతుల ఆత్మ హత్యల్లో తెలంగాణ 5 వ స్థానంలో ఉందని,
మా ప్రభుత్వంలో రైతు భీమ, రైతు బంధు ఎక్కడ ఆపలేదు,ప్రతి నెల 25 వ తేదీన లబ్ధిదారులకు పెంక్షన్లు వారి అకౌంట్లో జమ కావడం జరుగుతుందన్నారు.కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే గా,విప్ గా,మంత్రిగా ఉండి కూడా ధర్మపురికి ఉన్న త్రాగు నీటి సమస్యను తీర్చలేకపోయరు.త్రాగు నీరు గురించి మేము ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఎన్నో సార్లు వారి దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని,ఒక అబద్ధాని నిజం అని ప్రచారం చేస్తే అది నిజం అయిపోదని, ఇప్పటి వరకు ఏ వార్డులో మిషన్ భగీరథ పనులు వంద శాతం పూర్తి కాలేదు.కనీసం మీ హయాంలో బోర్లు కూడా వేయించలేదు,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులకు వెనుకాడకుండా బోర్లు వేయించడం జరుగుతుందని,కోట్లు పెట్టి మార్కెట్ కట్టించడం జరిగింది అని ప్రచారం చేసుకున్నారు.కానీ అది కట్టే విధానంలో లోపాలు ఉన్నాయ ని చాలా సార్లు మేము అధికారు లను విన్నవించినా ఎటువంటి నిధులు లేని శాఖల నుండి ఫేక్ ప్రొసీడింగ్స్ ఇచ్చి ప్రజలను తప్పు దోవ పట్టించారని దుయ్యబట్టారు. పట్టణ ప్రగతికి సంబందించిన నిధులు గత 16 నెలల నుండి స్తంభించడం జరిగింది.జనాలు మిమల్ని మర్చిపోయారు కాబట్టే లక్ష్మణ్ కుమార్ ను గెలిపించారు. గెలిచిన ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే వ్యక్తి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బి.అర్.ఎస్ పార్టీ నాయకులు వచ్చి కూడా తమ సమస్యలు చెప్పుకుంటే పార్టీలను చూడకుండా పని చేస్తున్న వ్యక్తి లక్ష్మణ్ కుమార్ అని,గెలిచిన 100 రోజుల్లో ఎటువంటి అభివృద్ధి చేశామో చెప్పడానికి మేము సిద్దంగా ఉన్నామని సవాల్ విసిరారు.రానున్న ఎంపి ఎన్నికల్లో గెలవడానికి మీరు చెప్పే అవాస్త వాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని,పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వంశీ ని బారి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల కక్కు.పద్మ,సంఘనబట్ల.సంతోషి, గరిగే.అరుణ,జక్కు.రవీందర్,చిలుముల.లక్ష్మణ్,వేములరాజేష్, కొంట.సుధాకర్,రాందేని.మొగిలి,జ ె.సుముఖ్,ఎండి.రఫియోద్దీన్,చీపురుశెట్టి.రాజేష్,స్తంభంకాడి.గణేష్,కాంగ్రెస్ నాయకులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ పంచాయితీలో పరిస్థితులు దారుణం.

- అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయి.
- నా తండ్రి పులివర్తి నాని తోనే మార్పు సాధ్యం.
- ఇంటింటి ప్రచారంలో యువనేత పులివర్తి వినీల్.



తిరుపతి జిల్లా, చంద్రగిరి,ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి): తిరుపతి రూరల్ మండలం, వెంకటపతి నగర్ పంచాయితీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, అరాచక శక్తులు, గంజాయి ముఠాలు రాజ్యమేలుతున్నాయని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. శుక్రవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన వెంకటపతి నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి నా తండ్రి పులివర్తి నాని ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

పులివర్తి వినీల్ మాట్లాడుతూ వెంకటపతి నగర్ అరాచక శక్తులకు అడ్డాగా మారింది. గంజాయి, రౌడీ బ్యాచ్లకు ఆవాసంగా తయారైంది. అధికార పార్టీ నేతల అండదండలతో అల్లరిమూకలు రెచ్చిపోతున్నాయి. గంజాయి మత్తులో తూగుతున్న యువత అధికార పార్టీ యువనేత అనుచరులుగా చెలామణి అవుతూ ప్రజలపై ఇష్టానుసారం దాడులకు తెగబడుతున్నట్లు స్థానికులు తెలిపారని పులివర్తి వినీల్ అన్నారు. వ్యసనాలకు బానిసైన యువత పెడదోవ పడుతున్నారని వినీల్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వలాభం కోసం దేశ భవిష్యత్తు తల రాతను మార్చే యువత జీవితాలతో చెలగాటం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తల్లితండ్రులు కూడా పిల్లలు నడవడికలపై దృష్టి సారించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి పై ఉక్కుపాదం మోపుతుందన్నారు. అలాగే తాగునీటి సమస్య, మురుగు కాలువలు, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. అన్ని సమస్యలను నా తండ్రి పులివర్తి నాని దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వినీల్ భరోసా ఇచ్చారు. యువత భవిష్యత్తు కోసం పరితపించే నా తండ్రి తోనే మార్పు సాధ్యమని మరోసారి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇచ్చి అభివృద్ధికి తోడ్పడాలని పులివర్తి వినీల్ కోరారు.

# గూడ మధుసూదన్ గౌడ్ మృతి పట్ల సంతాపం తెలియజేసిన పలువురు ప్రముఖులు

– ఎమ్మెల్యే బీర్ల, మాజీ ఎమ్మెల్యే లు బిక్షమయ్య, గొంగిడి, అండెం, ఈరసరపు యాదగిరి, హరిశంకర్ గౌడ్









యాదాద్రి భువనగిరి /గుండాల ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన గూడ మధుసూదన్ గౌడ్ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడంతో అన్ని పార్టీలకు చెందిన నాయకులు సుద్దాల గ్రామంలోని అతని నివాసానికి చేరుకొని ఘనంగా నివాళులర్పించారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, నూనె ముంతల వెంకటేశ్వర్లు, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్ మధుసూదన్ గౌడ్ మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులు ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులతో మమేకమై మండల అభివృద్ధితో పాటు గౌడ సంఘం రాష్ట్ర స్థాయి నాయకత్వంలో పాల్గొని గౌడ సంక్షేమానికి మండల అభివృద్ధి కోసం కృషి చేసిన యువ నాయకుడు అని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి గుండాల మండలాన్ని జనగాం జిల్లాలో విలీనం అయిన తర్వాత తిరిగి గుండాల మండలం యాదాద్రి భువనగిరి జిల్లాలో కలిపేంతవరకు అన్ని పార్టీల నాయకులతో మమేకమై పట్టు వదలని విక్రమార్కుల్లా గుండాల మండల సాధన కోసం కృషి చేశారని అన్నారు. అతని ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని వేడుకుంటున్నాం అన్నారు. ఇలాంటి వ్యక్తులు సమాజానికి సేవలు చేసి ప్రజల్లో నిమగ్నం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గడ్డమీద పండరి జిల్లా జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి షర్ఫుద్దీన్ మందాడి రామకృష్ణారెడ్డి వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్ రెడ్డి మిర్యాల ఐలయ్య గూడ ఉపేంద్ర బత్తిని ఐలయ్య మిర్యాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఏడు నెమళ్లు మృతి..

కొండపాక/వుదయం:



దుద్దెడ గ్రామంలో శుక్రవారం ఆరు నెమళ్లు అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, ఒక నెమలి చికిత్స పొందుతూ ఆక్సిజన్ పార్క్ లో చనిపోయింది. ఇదే విషయమై డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లింగమూర్తి తెలిపిన వివరాల మేరకు దుద్దెడ గ్రామంలోని నల్లచెరువు వద్ద ఆరు నెమళ్ళు చనిపోయినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేష్ కు నమ్మదగిన సమాచారం అందింది అన్నారు. ఒక నెమలి ప్రాణాపాయ స్థితిలో ఉండగా దానిని ప్రథమ చికిత్స నిమిత్తం దుద్దెడ వెటర్నరీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స అనంతరము మృతి చెందిన ఆరు నెమళ్ళతో పాటు గాయాల పాలైన మరొక నెమలిని నాగుల బండ శివారులోని ఆక్సిజన్ పార్క్ ప్రాంగణంలో ఉన్న ఫారెస్ట్ అధికారి కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. కొద్దిసేపటికి చికిత్స పొందుతున్న నెమలి మృతచెందినట్లు పేర్కొన్నారు. ఏడు నెమళ్లను అటవి ప్రాంతంలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఉన్నత అధికారుల సమక్షంలో ఖననం చేసినట్లు తెలిపారు. దుద్దెడ నల్ల చెరువు శివారు ప్రాంతంలో విష గుళికలు తిని చనిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించామని డిప్యూటీ ఎస్ఆర్ఓ లింగమూర్తి తెలిపారు. దుద్దెడ వెటర్నరీ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మౌనిక సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

## విధుల పట్ల నిబద్ధత చూపిన చేసిన కార్మికులకు సన్మానం



కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్మికులు వారు చేస్తున్న విధులను గుర్తించి పనులు పని డ్యూటీ టైం అయిపోయిన గాని వాళ్ళ పనిని మర్చిపోకుండా పని పూర్తయ్యే వరకు పూర్తి చేసి వాళ్ళ ఇంటికి వెళ్లడం కానీ ప్రజలకు దుర్వాసనతో ఇబ్బంది లేకుండా చెప్తా చదారాలు తీసి నిబద్ధతో పని చేసిన వారిని గుర్తించి రంజాన్ పవిత్ర మాసం రంజాన్ పండుగ సందర్భంగా కోరుట్ల పట్టణ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను పట్టణ కౌన్సిలర్ నజియా పర్వీన్ నయీమ్ నగదు పురస్కారం అందించి శాలువాతో సన్మానించారు

# ఉచిత వైద్య శిబిరం...



కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ ల సహకారంతో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత నేత్ర వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు ఇందులో భాగంగా 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 80 మందికి కంటి ఆపరేషన్ అవసరం కాగా వారిని గుర్తించి బస్సులో వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్రమోహన్ రమ్య లయన్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్ రాధిక క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ గంద్ర దిలీప్ రావు క్లబ్ నాయకులు ఎలిమెల్ల ఉషా కిరణ్ గుంటక సురేష్ బాబు ఎలిశెట్టి భూమారెడ్డి పడాల నారాయణ గౌడ్ గుంటుక మహేష్ వెలిమెల్ల రాంనారాయణ కొత్త విద్యాసాగర్ కంటి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గతంలో మంజూరైన రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పూలతో నిరసన.

గంధ శ్రీనివాస్ గుప్తా. క్లస్టర్ ఇంచార్జ్.



నర్సంపేట ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గతంలో మంజూరైన రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని నియోజకవర్గ వ్యాప్తంగా పూలతో నిరసన తెలిపారు. గత 5 ఎండ్లలో వరంగల్ జిల్లాలోనే అభివృద్ధి పథంలో నర్సంపేట నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉంది. వాటికి సంబంధించిన అన్ని వర్గాల్లో శాఖలపరంగా ముఖ్యంగా ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిధులను గతంలోనే మంజూరు చేయించి, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తవడం జరిగింది. ప్రస్తుతం ఆ నిధులన్నీ అందుబాటులో ఉన్నాయి. వాటిని ల్యాప్స్ కాకుండా, తిరిగి వెనుకకు పోకుండా సకాలంలో సద్వినియోగపర్చుకోవాలి. వాటి విషయమై ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించాలి. అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి తగు చర్యలు వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ కోరుతుంది. నియోజకవర్గంలో ప్రస్తుతం చాలావరకు అభివృద్ధి పనులు ప్రారంభమై వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పలు గ్రాంట్ (సి ఆర్ ఆర్, ఎమ్మార్ ఆర్, పి ఎం జె ఎస్ వై), ల ద్వారా అనేక నిధులను నియోజకవర్గానికి మంజూరు చేయించడం జరిగింది. ఆ పనులు ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ప్రతీ మండలం, ప్రతీ గ్రామం, ప్రతీ తండ, ప్రతీ పల్లె అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, నీ-నా బేధం లేకుండా నియోజకవర్గంలో టెండర్ల ప్రక్రియ ముగించుకొని అందుబాటులో ఉన్నాయి రోడ్డు %ఊ% రవాణా రంగంలో పెండింగ్ లో ఉన్న పనులను కొత్త ప్రభుత్వం, కొత్త ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాము. నర్సంపేట నియోజకవర్గంలో జీవో నెంబర్ 447 అనుసరించి సి ఆర్ ఆర్ గ్రాంట్ ద్వారా 23 కోట్ల రూపాయల నిధులతో 18 రోడ్లు మంజూరయ్యాయి. జీవో 396 అనుసరించి 40 కోట్ల 13 లక్షలు రూపాయల నిధులతో 13 రోడ్లతో పాటు 3 బ్రిడ్జిలు కూడా మంజూరయ్యాయి. జీవో నెంబర్ 260 అనుసరించి 36 కోట్ల 56 లక్షల రూపాయల నిధులతో 25 బీటి రోడ్లు మంజురయ్యాయి. జీవో నెంబర్ 242 అనుసరించి 37 కోట్ల 42 లక్షల రూపాయలతో 24 బిటి రోడ్లు మంజూరయ్యాయి. కేవలం మంజూరు మాత్రమే కాదు, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిచేయడం జరిగింది, మెజారిటీ పనులకు అగ్రిమెంట్ ప్రక్రియ కూడా ముగిసింది. ఈ పనులను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. గతంలో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సిసి, బిటి, ఇతర అభివృద్ధి పనుల విపరీతంగా కొనసాగేవి, కానీ ప్రస్తుతం ఎక్కడా కూడా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు కనబడం లేదు. బ్రిడ్జిలను మినహాయించుకొని మొత్తం 80 బిటి రోడ్లు, అంటే 160 గ్రామాలను అనుసంధానం చేసే రోడ్ల నిర్మాణ పనులు ఎందుకు చేయడం లేదు. మొత్తం 165 కి.మీ. నిడివి గల బిటి రోడ్లను ప్రారంభించే దశలో ప్రస్తుతం ఉన్నాయి. ఎందుకు ఇప్పటివరకు ప్రారంభించట్లేదు, ఎందుకు వీటి విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు సమీక్ష నిర్వహించట్లేదు అని మేము ప్రశ్నిస్తున్నాము. అసలు ఈ అభివృద్ధి పనుల పట్ల స్థానిక ఎమ్మెల్యే కు పట్టింపు ఉందా? లేదా? ఈ పనులన్నీ కూడా స్థానిక గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజల విజ్ఞప్తి మేరకు, డిమాండ్ మేరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు తీసుకురావడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికలు పోయినయ్ పార్లమెంట్ ఎన్నికలు వచ్చినయ్. కానీ ఒక్క అభివృద్ధి పనైనా అయ్యిందా?గతంలో మంజూరై కొనసాగుతున్న అభివృద్ధి పనులు ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు తక్షణమే పనులను ప్రారంభించాలని నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## గూడ మధుసూదన్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ - మధుసూదన్ కుటుంబానికి 50.000 ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ యూత్ వింగ్ సెక్రటరీ జనరల్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గూడ మధుసూదన్ గౌడ్ గురువారం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. శుక్రవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వారి నివాసానికి వెళ్లి మధుసూదన్ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు 50.000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సినిమా



## సమంత గ్లామర్ ట్రీట్..



సమంత పేరు చెప్పగానే పలు హిట్ సినిమాలు గుర్తొస్తాయి. కానీ అదంతా ఒకప్పుడు కొత్త నీరు వస్తే పాత నీరు గురించి మర్చిపోయినట్లు శ్రీలీల, కృతిశెట్టి లాంటి బ్యూటీస్ రావడం, సినిమాలు చేయడం తగ్గించేయడంతో సమంత..జనాలకు కాస్త దూరమైంది. ఇప్పుడేమో మళ్లీ బాగా దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తోంది.'ఏ మాయ చేశావె' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన సమంత.. ఆ తర్వాత ఎన్టీఆర్, అల్లు అర్జున్, పవన్, మహేశ్ లాంటి స్టార్ హీరోలతో కలిసి నటించింది. సూపర్ హిట్స్ కొట్టింది. హీరో నాగచైతన్యని పెళ్లి చేసుకున్నప్పటికీ 'మజిలీ', 'ఓ బేబీ' లాంటి చిత్రాలతో అలరించింది.ఇక చైతూకి విడాకులు ఇచ్చేసిన తర్వాత పలు హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీస్ చేసిన సామ్.. హిట్స్ కొట్టలేకపోయింది. దీనికి తోడు మయోసైటిస్ లాంటి అరుదైన వ్యాధి వల్ల కొన్నాళ్లు నటనకు బ్రేక్ ఇచ్చింది. ప్రస్తుతం ఈమె నటించిన 'సిటాడెల్' వెబ్ సిరీస్ ఇండియన్ వెర్షన్ త్వరలో ఓటీటీలోకి రానుంది. ఈ సిరీస్ తప్పితే సామ్ చేతిలో మరో ప్రాజెక్ట్ లేదు. గతేడాది 'ఖుషి' మూవీతో వచ్చింది. కానీ పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో సమంత ఇప్పుడు మళ్లీ గ్లామర్ ట్రీట్ ఇస్తూ పలు ఫొటోలు రిలీజ్ చేస్తోంది. కానీ దర్శకనిర్మాతలైతే ఈమెని పెద్దగా పట్టించుకుంటున్నట్లు అనిపించట్లేదు.

## ముంబైలో మకాం వేసిన జూనియర్ ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న సినిమా దేవర. ఇక నందమూరి అభిమానులు ఈ సినిమాపై భారీ అంచనాలను పెట్టుకున్నారు. అయితే తాజాగా జూనియర్ ఎన్టీఆర్ డీజే స్క్వేర్ సినిమా సక్సెస్ అవడంతో సక్సెస్ మీట్ లో కనిపించారు. ఇందులో భాగంగానే దేవర సినిమా గురించి అప్డేట్ కూడా ఇచ్చాడు. దేవర సినిమాకి ఎంత డిమాండ్ ఉందో ఆయనే స్వయంగా తెలియజేశారు. కాగా దేవర సినిమా దసరా కానుకగా అక్టోబర్ 14 విడుదల కావడానికి సిద్ధంగా ఉంది. ఏప్రిల్ 5న విడుదల కావాల్సిన ఈ సినిమా కొన్ని అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతూ పోస్ట్ పోన్ అవుతుంది. కానీ ఈసారైనా కచ్చితంగా అనుకున్న తేదీకి విడుదల చేయాలి అని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకి సంబంధించిన షూటింగ్ దాదాపుగా పూర్తి కావస్తోంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఇంకా పూర్తిగాక ముందే జూనియర్ఎన్టీఆర్ తన నెక్స్ట్ సినిమా షూటింగ్ లైన్ లో పెట్టాడు. ఇకపోతే జూనియర్ఎన్టీఆర్బాలీవుడ్ కి కూడా ఎంట్రీ ఇస్తున్న సంగతి చాలా మందికి తెలిసే ఉంటుంది. జూనియర్ఎన్టీఆర్ తన మొదటి సినిమా గా బాలీవుడ్ లో వార్ 2 సినిమా చేస్తున్నాడు. ఇక ఈ సినిమాలో హీరోగా హృతిక్ రోషన్ నటిస్తున్నాడు. మరి జూనియర్ఎన్టీఆర్ కూడా ఇందులో సెకండ్ హీరోగా నటిస్తాడా లేదా కీలక పాత్రలో ఏమైనా కనిపిస్తాడా అన్నది తెలియాల్సి ఉంది.






## బ్యాట్‌తో కార్తికేయ పరుగులు..

### భజే వాయు వేగం ఫస్ట్ లుక్

ఎఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్ ముబారక్ చెబుతూ.. కార్తికేయ 8 అప్‌డేట్ అందించాడని తెలిసిందే. డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంలో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంఛ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఫైనల్ చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.



## ఇదంతా సులభమేమీ కాదు.. రెండున్నరేళ్లు పట్టింది

టాలీవుడ్‌లో నువ్వు –నేను సినిమాతోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్న హీరోయిన్ అనిత. ఈ చిత్రంలో ఉదయ్ కిరణ్ హీరోగా నటించారు. ఆ తర్వాత తరుణ్ హీరోగా నటించిన నిన్నే ఇష్టపడ్డాను సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా కనిపించింది. తొట్టిగ్యాంగ్, నేను పెళ్లికి రెడీ, ముసలోడికి దసరా పండుగ లాంటి సినిమాల్లో నటించింది. 2003లో కుచ్ తో హై సినిమా ద్వారా బాలీవుడ్‌లోనూ ప్రవేశించింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లో నటించిన అనిత.. పెళ్లి తర్వాత వెండితెరకు దూరమైంది. ప్రస్తుతం రీ ఎంట్రీకి అనితా సిద్ధమవుతోంది. టాలీవుడ్ సినీ ప్రియులను త్వరలోనే అలరించనుంది. అయితే ఇటీవల తన వెయిట్ లాస్ గురించి ఆసక్తికర పోస్ట్ చేసింది. గతంలో బాబు పుట్టినప్పుడు 76 కిలోలు ఉన్న అనితా ప్రస్తుతం 58 కిలోలకు తగ్గింది. ఈ విషయాన్ని షేర్ చేస్తూ.. 'ఇలా మారడానికి నాకు రెండున్నరేళ్లు పట్టింది. మరో ఐదు కిలోలు తగ్గాలనుకుంటున్నా అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇప్పుడు నా లక్ష్యం చాలా దూరంగా అనిపించడం లేదు. అంతా మనకు అనుకూలంగానే ఉందంటూ రాసుకొచ్చింది. కానీ ఇదంతా సులభం కాదని అనితా చెబుతోంది. అనితా మాట్లాడుతూ.. 'ఇది కచ్చితంగా కష్టమే. కానీ నేను మాత్రం తొందరపడలేదు. వెయిట్ లాస్ కోసం ఇంత సమయం తీసుకున్నందుకు సంతోషిస్తున్నా. నేను నా లక్ష్యానికి కొన్ని అడుగుల దూరంలో మాత్రమే ఉన్నా. నటులపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. గతంలో నేను నా ప్రెగ్నెన్సీని ఆస్వాదించా. మనం అన్నింటికీ మానసికంగా సిద్ధంగా ఉండాలి. ఒకసారి బిడ్డ పుట్టాక శరీరం, హార్మోన్ల మార్పులు, మానసిక స్థితిలో చాలా మార్పులు వస్తాయని' వివరించింది. సోషల్ మీడియాలో మీరు చాలా బరువు పెరిగారంటూ మేసేజులు పంపేవారని తెలిపింది. కానీ వాటిని పెద్దగా పట్టించుకోలేదని వెల్లడించింది. కాగా. 2014లో వ్యాపారవేత్త రోహిత్ పెళ్లాడిన సంగతి తెలిసిందే. వీరిద్దరికీ ఓ బాబు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తోంది.



## రవితేజ హీరోయిన్‌కు అప్పుడే మరో ఛాన్స్!

భాగ్య శ్రీ బోర్సే తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడీ పేరు తెగ మార్మోగిపోతుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ భామ ప్రస్తుతం రవితేజ నటిస్తోన్న మిస్టర్ బచ్చన్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్నాడు. కాగా భాగ్యశ్రీ బోర్సే తొలి సినిమా సెట్స్‌పై ఉండగానే గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ హీరోగా తెరకెక్కుతున్న %ఎఐ%12లో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని అప్‌డేట్ కూడా వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త లైమ్ లైట్‌లోకి వచ్చింది. భాగ్యశ్రీ బోర్సే న్యాచురల్ స్టార్ నాని కొత్త సినిమాలో కనిపించబోతుందట. సుజిత్ డైరెక్ట్ చేయబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్ కోసం భాగ్యశ్రీ బోర్సేతో సంప్రదింపులు కొనసాగుతున్నాయన్న వార్త టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. మరి ఈ బ్యూటీ నానితో కలిసి నటించే ఛాన్స్ కొట్టేస్తుందా..? లేదా..? అనేది చూడాలి. ఒకవేళ ఈ మూవీ ఒకే అయితే భాగ్యశ్రీ కెరీర్‌కు మాత్రం బాగా కలిసి రావడం ఖాయమని అంటున్నారు మూవీ లవర్స్.

# తెలంగాణ పోలీసుల నయా ప్లాన్.. వాట్సాప్‌తో..

-మొదటి పేజి తరువాయి

నుంచి పోలీసు సిబ్బందిని బందోబస్తు విధుల్లో భాగస్వామ్యం చేయనున్నారు. మార్చి 16న లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి నిర్వహిస్తున్న తనిఖీల్లో ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్లు విలువైన నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర విలువైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిపిన తనిఖీల్లో మొత్తం రూ. 45 కోట్లు విలువైన నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులు పట్టుబడగా.. ఈ సారి ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే.. రూ.50 కోట్ల సొత్తు పట్టుబడటం గమనార్హం..! నోటిఫికేషన్ వెలువడ్డ తర్వాత నగదు ప్రవాహం మరింత ఎక్కువగా ఉంటుందనే అంచనాల నేపథ్యంలో




రాష్ట్రంతోపాటు, రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 466 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రాష్ట్ర సరిహద్దుల్లో 85 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. నోటిఫికేషన్ వెలువడ్డ తర్వాత ఫ్లయింగ్ స్క్వాడ్, చెక్‌పోస్టుల సంఖ్య మరింతగా పెంచనున్నట్లు అధికారులు తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది తనిఖీల తీరు, పట్టుబడుతున్న నగదు ఇతరాత్ర వాటిని ఉన్నతాధికారులు పర్యవేక్షించేందుకు వీలుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశారు. మరోవైపు ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియా కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టింగ్స్‌పై పోలీసులు నిఘా పెట్టారు. కాగా, ఈ నెల 19న తమిళనాడులో జరగనున్న లోక్‌సభ ఎన్నికల బందోబస్తుకు తెలంగాణ నుంచి 2 వేల మంది పోలీసులను తరలిస్తున్నారు.

# కవిత సీబీఐ కస్టడీకి కోర్టు అనుమతి

-మొదటి పేజి తరువాయి

న్యాయమూర్తి రిజర్వ్ చేశారు. అరెస్టు, రిమాండ్ పై వాదనలను మధ్యాహ్నం 2 గంటల తర్వాత వింటామని జడ్జి తెలిపారు. దీంతో కవితని కోర్టు రూం నుంచి తీసుకెళ్లారు అధికారులు.

**సీబీఐ వాదనలు**

లిక్కర్ పాలసీ కేసులో కుట్రదారుల్లో కవితది కీలక పాత్ర. సౌత్ గ్రూప్‌కు చెందిన ఒక మద్యం వ్యాపారి కేజ్రీవాల్‌ను కలుసుకుని ఢిల్లీలో వ్యాపారం చేసేందుకు మద్దతు కోరారు. కేజ్రీవాల్ తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. విజయ్ నాయర్‌కు కోట్లు చెల్లించినట్లు నిందితుడు (అభిషేక్ బోయిన్‌పల్లి) తనకు తెలియజేసినట్లు అప్రూవర్ దినేష్ అరోరా తన వాంగ్మూలంలో ధ్రువీకరించారు. ఈ కేసులో నిందితుల స్టేట్‌మెంట్‌లు, వాట్సాప్ చాట్‌లు సేకరించాం. బుచ్చి బాబు, స్టేట్మెంట్ లో కవిత ఇండో స్పిరిట్స్‌లో హోల్‌సేల్ భాగస్వామి. కంపెనీ ఎన్‌ఓసీ పొందడంలో రాఘవ్ మాగుంటకు సహకరించేందుకు కవిత ప్రయత్నించినట్లు కూడా చాట్స్ వెల్లడించాయి. ఢిల్లీలోని తాజ్ హోటల్‌లో బుచ్చిబాబు, బోయిన్‌పల్లి తదితరులు హాజరైన సమావేశంలో శరత్‌రెడ్డి కూడా ఉన్నారు. పెర్నోడ్ రిచర్డ్ కంపెనీ హోల్‌సేలర్‌గా ఇండో స్పిరిట్స్‌ను నియమించాలని నిర్ణయించారు. 2021 మార్చి, మే నెలల్లో ఎక్సైజ్ పాలసీని రూపొందిస్తున్న సమయంలో అరుణ్ పిళ్లై, బుచ్చిబాబు, బోయిన్‌పల్లి ఢిల్లీలో మకాం వేసి విజయ్ నాయర్ ద్వారా చక్రం తిప్పారు

ఢిల్లీలో మద్యం వ్యాపారం చేద్దామని శరత్ చంద్రారెడ్డి, మాగుంటకు కవిత హామీ ఇచ్చారు. ఈ కేసులో కవిత కీలక కుట్రదారుల్లో ఒకరని వాంగ్మూలాల ద్వారా రుజువయింది . వివిధ కారణాలను చూపుతూ ఆమె విచారణకు సహకరించలేదు. నవంబర్–డిసెంబర్ 2021 లో ముందుగా నిర్ణయించిన ప్రకారం ఢిల్లీ లో ప్రతి జోన్ కు ఐదు కోట్ల చొప్పున 25 కోట్లు చెల్లించాలని కవిత శరత్ చంద్రారెడ్డిని కోరింది. శరత్ చంద్రారెడ్డి తొలుత ఈ వ్యాపారంలో అయిష్టత ప్రదర్శించాడు. అయితే తెలంగాణలో ఆయన వ్యాపారాన్ని దెబ్బతీస్తానని కవిత బెదిరించింది. సీబీఐ విచారణలో, తన పాత్రకు సంబంధించి సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేదు.

సీబీఐ స్వాధీనం చేసుకున్న పత్రాలకు విరుద్ధంగా ఆమె సమాధానాలు ఉన్నాయి. తనకు తెలిసిన వాస్తవాలను ఆమె దాచిపెడుతోంది. గతంలో కూడా ఆమె నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరు కాలేదు. మద్యం పాలసీకి సంబంధించిన పెద్ద కుట్రను వెలికితీసేందుకు కవితను ఆధారాలతో విచారణ చేయాలి. ఈ కేసులో ఆమె ప్రధాన కింగ్‌పిన్, కుట్రదారు. కవితను సీబిఐకి ఐదు రోజుల కస్టడీ అనుమతించాలి. కవిత అరెస్ట్ విషయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరగలేదు. కవిత భర్తకు ముందుగా సమాచారం ఇచ్చిన తర్వాత మాత్రమే అరెస్ట్ చేసాం. కవిత అరెస్ట్ గురించి ముందస్తు సమాచారం ఇచ్చేందుకు, ఆమెనే మాకు రెండు ఫోన్ నంబర్లు ఇచ్చారు.

**కవిత తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు**

నా వాదనలు వినిపించేందుకు నాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. నోటీసులు ఇవ్వలేదు. నాకు సీబీఐ ముందస్తు కాపీ



ఇవ్వలేదు. ఇది నా రాజ్యాంగ హక్కును ప్రభావితం చేస్తుంది. సీబీఐ అరెస్ట్ విషయంలో న్యాయంగా, చట్టంలోని పవిత్రమైన నిబంధనల ఉల్లంఘన జరిగింది. సెక్షన్ 41 సీఆర్‌పీసి ప్రకారం సిబిఐ అరెస్టు చేయడానికి వీలు కల్పిస్తుంది, అయితే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నప్పుడు, కోర్టు అనుమతి లేకుండా అరెస్టు చేసే ప్రశ్నే లేదు. జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నప్పుడు కోర్టు అనుమతి లేకుండా అరెస్ట్ చేయడం కుదరదు. కవిత విషయంలో సీబీఐ ఈ నిబంధన ఫాలో కాలేదు. కవిత తరపు న్యాయవాది – రాజ్యాంగంలోని ఆర్టికల్ 20 (1) ప్రకారం ఎవరినైనా అదుపులోకి తీసుకుని విచారించే ముందు, వారి వాదన కూడా వినాలని ఉంది నిన్న తీహార్ జైల్లో ఉన్న కవిత అరెస్టు చేస్తున్నట్లు సీబీఐ ప్రకటించింది. సీబీఐ అరెస్ట్‌ను సవాలు చేస్తూ కోర్టులో కవిత పిటిషన్ వేశారు. ఎటువంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా సీబిఐ అరెస్ట్ చేసిందని కవిత తరపు న్యాయవాది పేర్కొన్నారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి రికవరీ చేసిన వాట్సాప్ చాట్‌పై సీబీఐ దృష్టి పెట్టింది. వంద కోట్ల ముడుపుల చెల్లింపు తర్వాత కొనుగోలు చేసిన భూముల డాక్యుమెంట్లపై దర్యాప్తు చేపట్టింది. సౌత్ గ్రూపునకు ఆప్‌కు మధ్య కవిత దళారిగా వ్యవహరిస్తూ 100 కోట్ల ముడుపులు చెల్లించడంలో కీలకపాత్ర పోషించారని సీబీఐ అభియోగం. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఐపీసీ 120బి కింద కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేపట్టింది. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటికే ఆమెను అరెస్టు చేయగా జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంది. తాజాగా తాము కవితను అరెస్టు చేసినట్లు గురువారం మధ్యాహ్నం ఆమె కుటుంబ సభ్యులకు సీబీఐ అధికారులు తెలిపారు. దీంతో కవిత అరెస్టును సవాల్ చేస్తూ ఆమె తరఫు న్యాయవాది నితీష్ రాణా.. రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. గురువారం రంజాన్ సెలవు నేపథ్యంలో ప్రత్యేక న్యాయమూర్తి మనోజ్‌కుమార్ ముందు ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అరెస్టు చేయడం సరికాదన్నారు. ముందుగా చెప్పాలంటూ కోర్టు ఆదేశాలు ఉన్నాయని గుర్తు చేశారు. దీంతో మద్యం కుంభకోణం కేసును తాను గతంలో విచారించలేదని న్యాయమూర్తి పేర్కొన్నారు. అత్యవసర కేసులు మాత్రమే ప్రస్తుతం పరిశీలిస్తామని చెప్పారు. దీనిని శుక్రవారం రెగ్యులర్ కోర్టు ముందు ప్రస్తావించాలని సూచించారు. అనంతరం రాణా మీడియాతో మాట్లాడుతూ.. కవిత అరెస్టు అన్యాయమని, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇదే విషయం శుక్రవారం రెగ్యులర్ కోర్టు ముందు ప్రస్తావిస్తామని చెప్పారు.

**కవిత రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను విచారణ కోసం అయిదు రోజుల కస్టడీ కోరుతూ సీబీఐ రౌస్ అవెన్యూ కోర్టులో రిమాండ్ పత్రాలను సమర్పించింది. కవిత రిమాండ్ రిపోర్టులో సీబీఐ అధికారులు పలు సంచలన విషయాలు పొందుపర్చారు. కవితే రూ. 100 కోట్లు చెల్లించినట్లు పేర్కొంది. కవితకు చెందిన జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు చెల్లించినట్లు అభియోగం మోపింది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని తెలిపింది.

ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. అసలు భూమే లేకుండా వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించినట్లు పేర్కొంది. నకిలీ భూ విక్రయం పేరుతో శరత్ చంద్రారెడ్డి నుంచి రూ. 14 కోట్లు కవిత తీసుకున్నారని రిపోర్టు రిపోర్టులో వెల్లడించింది. మహబూబ్‌నగర్‌లో వ్యవసాయ భూమి ఉందని, దాన్ని కొనుగోలు చేసినట్లు రూ. 14 కోట్లు ఇవ్వాలని శరత్ చంద్రారెడ్డిని కవిత డిమాండ్ చేశారు. అసలు ఆ భూమి సంగతి, దాని ధర ఎంతో తెలియనందువల్ల తను రూ.14కోట్లు ఇవ్వలేనని అన్నారు శరత్. మొత్తం డబ్బులు ఇవ్వకపోతే తెలంగాణలో అరబిందో ఫార్మా బిజినెస్ ఉండదని కవిత బెదిరించినట్లు పేర్కొంది.

ఒక్కో రిటైల్ జోన్‌కు రూ.5 కోట్ల చొప్పున 5 రిటైల్ జోన్‌లకు రూ.25 కోట్లు ఇవ్వాలని శరత్ చంద్రారెడ్డిని కవిత డిమాండ్ చేశారని సీబీఐ చెబుతోంది. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని కూడా కవిత రూ. 50 కోట్లు డిమాండ్ చేశారని, తన కుమారుడు మాగుంట రాఘవ ద్వారా కవితకు ఆయన రూ.25కోట్లు చెల్లించారని తెలిపింది. కేజ్రీవాల్ అనుచరుడు విజయనాయర్‌కు కవితే రూ.100కోట్లు చెల్లించారని చెప్పింది. ఇండోస్పిరిట్లో కవిత 65 శాతం వాటా పొందారని, గోవాకు రూ.44.45 కోట్లు హవాలా మార్గంలో బదిలీ చేశారని సీబీఐ పేర్కొంది. ఈ డబ్బును కవిత పీఏ అశోక్ కౌశిక్ హవాలా డీలర్లకు చేర్చాడని, ఈ విషయాలన్నింటిపైనా కవిత సరైన సమాధానాలు చెప్పడం లేదని తెలిపింది. ఆమెను 5 రోజులు కస్టడీలోకి తీసుకొని మరిన్ని విషయాలను రాబట్టాలని ప్రత్యేక కోర్టును కోరింది సీబీఐ. కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటికే ఆమెను అరెస్టు చేయగా జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. లిక్కర్ కేసులో గతంలోనూ సీబీఐ ఆమెను హైదరాబాద్‌లో ఆమెనుప్రశ్నించింది. ఆ తర్వాత సీబీఐ ప్రత్యేక కోర్టు అనుమతితో ఈ నెల 6న తీహార్ జైలులో మరోసారి ప్రశ్నించింది. ఈ క్రమంలోనే అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచింది. విచారణ నిమిత్తం కవితను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై కాసేపట్లో న్యాయస్థానం తీర్పు వెల్లడించనుంది. మరోవైపు సీబీఐ ప్రశ్నించడం, అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు కొట్టివేసింది.

# తప్పు చేస్తే చర్యలు తప్పవు

-మొదటి పేజి తరువాయి

సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు.

కొన్ని చోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కల్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు.

**తాగునీటికి ఇబ్బంది లేకుండా..**

ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. సమస్యను పరిష్కరించే చర్యలను



ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ధోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం.

**వారిపై ఫిర్యాదుకు చర్యలు..**

తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు.

**సమస్య పరిష్కారానికి కృషి..**

రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు.

## బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా సుధీర్‌కుమార్.. ప్రకటించిన కేసీఆర్



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా హన్మకొండ జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ శుక్రవారం( ఏప్రిల్ 12)అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. వరంగల్ అభ్యర్థిని నిర్ణయించేందుకు జిల్లా నేతలతో కేసీఆర్ ఎర్రవెల్లిలోని ఫాంహౌజ్‌లో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ భేటీకి ఇటీవలే పార్టీని వీడిన స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు కూడా పిలుపు అందడంతో వరంగల్ నుంచి ఆయన పోటీ చేస్తారన్న ప్రచారం ఒక దశలో ఊపందుకుంది. చివరకు సుధీర్‌కుమార్‌ను బరిలోకి దింపాలని కేసీఆర్ నిర్ణయించారు. వరంగల్ నుంచి ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియ్యం కావ్య కాంగ్రెస్‌లోకి వెళ్లడంతో బీఆర్ఎస్ తాజాగా మళ్లీ అభ్యర్థిని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా, ప్రస్తుతం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో విచిత్ర పరిస్థితి నెలకొం?ది. బీఆర్ఎస్‌కు ప్రత్యర్థులుగా ఉన్న రెండు ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులిద్దరూ బీఆర్ఎస్‌ను ఇటీవల వీడి టికెట్ తీసుకున్న వారే కావడం గమనార్హం. దీంతో బీఆర్ఎస్‌కు తమ పార్టీ నుంచి వెళ్లిన వారిపైనే పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ బీజేపీ నుంచి వర్ధన్నపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కాంగ్రెస్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ కడియం కావ్య బరిలో ఉన్నారు.

## ఉప్పల్ మ్యాచ్ టికెట్లు నిమిషాల్లో సోల్డ్ అవుట్.. క్రికెట్ అభిమానులకు మరోసారి నిరాశ



**హైదరాబాద్:** నగరంలో క్రికెట్ అభిమానులకు మరోసారి నిరాశే ఎదురైంది. మరోసారి ఉప్పల్ మ్యాచ్ టికెట్స్ దొరకకుండా చేసారంటూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్‌లో ఈ నెల 25న బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్, మే 2న రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. టికెట్లను పేటీఎంలో నిర్వాహకులు విక్రయానికి పెట్టారు. పెట్టిన మరునిమిషమే సోల్డ్ అవుట్ చూపిస్తున్నాయని అభిమానుల ఆవేదన చెందుతున్నారు. పేటీఎంలో ఎన్ని టికెట్స్ విక్రయిస్తున్నారో సన్‌రైజర్స్ యాజమాన్యం లెక్క చెప్పడం లేదు. టిక్కెట్లు దొరక్క అభిమానుల తీవ్ర నిరాశ చెందుతున్నారు. బ్లాక్ లో టికెట్స్ అమ్ముకుంటున్నారంటూ మండిపడుతున్నారు

## తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

-మొదటి పేజి తరువాయి



బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేక పార్టీ అని వ్యాఖ్యలు చేశారు. సిలేరును లాక్కుని తెలంగాణకు అన్యాయం చేసిన పార్టీ అని అన్నారు. పదేళ్లలో బీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురదజల్లారని.. ఇప్పుడు బడే మియ అంటున్నారంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగాణలో బీఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇంటికి రెండేడ్లు, నిరుద్యోగ భృతి ఇస్తానని, రైలు తెస్తానని అబద్ధాలు చెప్పి ఉప ఎన్నికల్లో గెలిచాలరని.. మొన్నటి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. బీజేపీని ఓడించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ముస్లిం సోదరులు గుర్తించాలన్నారు. ఇచ్చిన హామీలు తప్పిన కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## సై అంటే సై!

-మొదటి పేజి తరువాయి

ఒకసారి పరిశీలిస్తే.....ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ....ఇప్పటికే అమలు చేసిన పలు గ్యారెంటీ లను ప్రజల్లో బలంగా ప్రచారం చేసుకుంటుంది.ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం,రూ.500 లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ భీమా పెంపు,ఇందిరమ్మ ఇండ్లు....వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తుంది. రానున్న రోజుల్లో పంటల భీమా,రైతు భరోసా, వరికి బోనస్, పెన్షన్లు తదితర హామీలను రానున్న రోజుల్లో అమలు చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది.ఇదిలా ఉంటే రాష్ట్రంలోని ఓటర్లలో సగం జనాభా ఉన్న మహిళా ఓటర్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ పెట్టింది.కాగా రాష్ట్రంలోని పలు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పురుష ఓటర్లతో పోల్చితే మహిళా ఓటర్లె ఎక్కువగా ఉన్నారు. అలాంటి స్థానాలలో కాంగ్రెస్ ఎక్కువ శ్రద్ధ పెడుతుంది.ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆధిపత్యం ఉన్న సెగ్మెంట్ల పై కూడా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టింది.ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద అమలు చేస్తున్న గ్యారెంటీలను మహిళా ఓటర్లకు బలంగా ప్రచారం చేసుకుంటుంది.ఇటీవలే తుక్కుగూడ లో జరిగిన జన జాతర సభలో కూడా పెద్ద సంఖ్యలో మహిళలను పార్టీ సమీకరించింది.అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తో పాటు గత ప్రభుత్వ హయంలో జరిగిన వైఫల్యాలను కూడా కాంగ్రెస్ బలంగా ప్రచారం చేస్తుంది. మేడిగడ్డ బ్యారేజ్ డ్యామేజ్,కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి,ఫోన్ ట్యాపింగ్ ,గొర్రెల స్కాం, ఆవుల స్కాం....ఇలా అనేక వైఫల్యాలను ఎత్తిచూపుతూ....ఆ పార్టీనీ మరింత బలహీన పరిచేందుకు ఆ పార్టీ నేతలను వరుసగా కాంగ్రెస్ లో చేర్చుకుంది.ఆ పార్టీ నుంచి వచ్చే వలస నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇచ్చి ముల్లును ముల్లుతోనే తీసే వ్యూహానికి కాంగ్రెస్ తెర లేపుతుంది.ఎన్నికల ప్రచార తీవ్ర రూపం తీసుకునే సమయానికి గులాబీ పార్టీని మరింత వీక్ చేసేందుకు బిఆర్ఎస్ ను ఉచ్చులో బిగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది.పదేళ్లు పాలించి హ్యాట్రిక్ విజయం సాధించాలి అనుకున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రేక్ ఇచ్చారు.దీంతో ప్రతిపక్ష హోదాలోకి వెళ్లిపోయిన గులాబీ పార్టీ కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో రైతులకు కష్టాలు మొదలు అయ్యాయని, రాష్ట్రంలో త్రాగు నీటి,సాగు నీటి కరువు ఏర్పడిందని,కరెంటు కోతలు మొదలు అయ్యాయని.....ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు గుప్పిస్తూ ఈ అంశాలనే ఎన్నికల ప్రచారానికి వాడుకుంటుంది.పదేళల్లో లేని కరువు కాంగ్రెస్ ఏర్పడిన నాలుగు నెలలో వచ్చిందని దానికి కాంగ్రెస్ అసమర్ధత, చేతే గాని పాలనే కారణమని,ఈ కారును ప్రకృతి తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని గులాబీ పార్టీ ఆరోపిస్తోంది.మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పొలం బాట పట్టారు. ప్రతిపక్ష నేత హోదాలో పొలం బాట పట్టి రైతులతో ముచ్చటించి వారికి ధైర్యం ఇస్తున్నారు.సాగునీటి సరఫరా చేయకపోవడం తో రైతులకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ డిమాండ్ చేశారు. నాలుగు నెలలోనే 200 మందికి పైగా రైతులు మరణించారని.....ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని కూడా అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.